ఆదివారం, తెలంగాణ
16 ఆగస్టు 2026
నినాదం
తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం

# 80 వ స్వాతంత్ర్య వేడుకల్లో వ్యాల్ల హరీష్ రెడ్డి..!!

## తిరంగా ర్యాలీలో పాల్గొని జాతీయ జెండాకు వందనం.. .....దేశ సమగ్రత, అభివృద్ధికి ఐక్యంగా కృషి చేయాలని పిలుపు

**గోదావరిఖని ఆగస్టు 15 (నినాదం):** 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని రామగుండం నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల్లో బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు వ్యాల్ల హరీష్ రెడ్డి ఆధ్వర్యంలో స్వాతంత్ర్య వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ యువజన విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన భారీ తిరంగా ర్యాలీలో హరీష్ రెడ్డి పాల్గొని పార్టీ శ్రేణులు, యువతలో ఉత్సాహం నింపారు. అనంతరం గోదావరిఖని మెయిన్ చౌరస్తాలో ఆటో యూనియన్--2 ఆధ్వర్యంలో, ఆటో జేఏసీ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన పలు కార్యక్రమాల్లో ఆయన పాల్గొని జాతీయ జెండాకు వందనం చేశారు. అలాగే జీఎం ఆఫీస్--ఎస్.ఎన్.పీ.సీ పిట్ సెక్రటరీ రోడ్డు సంపత్ ఆధ్వర్యంలో నిర్వహించిన జెండా వందన కార్యక్రమంలోనూ పాల్గొన్నారు. గంగానగర్ మాజీ కార్పొరేటర్ దాతు శ్రీనివాస్ ఆధ్వర్యంలో, ఎల్బీనగర్ మాజీ కార్పొరేటర్ అయిత శివ ఆధ్వర్యంలో నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లోనూ హరీష్ రెడ్డి పాల్గొని జాతీయ జెండాకు ఘనంగా వందనం చేశారు.

**త్యాగమూర్తుల ఆశయాలు స్ఫూర్తిగా...**

ఈ సందర్భంగా వ్యాల్ల హరీష్ రెడ్డి మాట్లాడుతూ.. దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణత్యాగం చేసిన మహనీయుల త్యాగాలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని అన్నారు. స్వాతంత్ర్య సమరయోధుల ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని దేశ సమగ్రత, అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ ఐక్యంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.

**ఘనంగా పాల్గొన్న పార్టీ శ్రేణులు**

వివిధ కార్యక్రమాల్లో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, యువజన నాయకులు, కార్యకర్తలు, ఆటో యూనియన్ నాయకులు, కార్మికులు, అభిమానులు



పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. దేశభక్తి నినాదాలతో కార్యక్రమాల ప్రాంగణాలు మార్మోగగా, జాతీయ జెండాకు ఘనంగా వందనం చేసి స్వాతంత్ర్య దినోత్సవ స్ఫూర్తిని చాటుకున్నారు.





## భువనగిరి–నల్గొండ రహదారిపై ఏర్పడ్డ గుంతలు పూడ్చాలి



**వలిగొండ, ఆగస్టు 15 (నినాదం) :** భువనగిరి–నల్గొండ ప్రధాన రహదారిపై అక్కంపల్లి నుండి టేకులసోమారం వరకు గుంతల మయమైన బీటీ రోడ్డుకు మరమ్మతులు చేపట్టాలని సిపిఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామి అన్నారు. శనివారం టేకులసోమారంలోని రోడ్డుపై సిపిఎం ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించి, మాట్లాడుతూ రోడ్డుపై ప్రయాణించే ప్రయాణికులు ప్రమాదానికి గురై గుంతలలో పడి చనిపోతున్న ప్రజల ప్రాణాలంటే ప్రజా ప్రతినిధులకు, అధికారులకు లెక్క లేదా, ప్రయాణికులు గుంతలలో పడి గాయాలైన పట్టించుకోరా అని ప్రశ్నించారు. ఇంకెంత మంది ప్రమాదానికి గురై చనిపోతే స్పందిస్తారని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వ అధికారులు, స్థానిక ఎమ్మెల్యే స్పందించి రోడ్డు మరమ్మతులు చేపట్టకపోతే కొద్దీ రోజుల్లో పెద్ద ఎత్తున పార్టీ వారితో ప్రజలను సమీకరించి రోడ్డుపై వంటావార్పు నిర్వహించి, రోడ్డును దిగ్బంధశీ చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఈర్లపల్లి ముత్యాలు, రేఖల లక్ష్మినారాయణ, చీర్క శ్రీశైలం రెడ్డి, దుబ్బ లింగం, కొండూరు సత్తయ్య, పలుసం లింగం, చేగూరి నగేష్, భూమి బాల శంకర్, రేపాక ముత్యాలు, గుమ్మడి యాదిరెడ్డి, వేముల లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## దేశ అభివృద్ధిలో యువత కీలక పాత్ర పోషించాలి

### మల్కాజిగిరి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు బాలరాజు



**మల్కాజిగిరి, ఆగష్టు 15 (నినాదం):** స్వాతంత్ర సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ, దేశ అభివృద్ధిలో యువత కీలక పాత్ర పోషించాలని మల్కాజిగిరి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు బాలరాజు పిలునిచ్చారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా మల్కాజిగిరి ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం లో మల్కాజిగిరి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు బాలరాజ్ పాల్గొని జాతీయజండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమం లో ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి విశాల్ యాదవ్, రెహమాన్, పవన్, సంగమేశ్వర్, మనోహర్, సుబ్బారావు, కుమ్మరి రాజు, మహేందర్, నాగరాజు, సత్య, ప్రభాకర్, శివ, జ్యోతి కుమార్, దుర్గాప్రసాద్, ఎన్వి రమణ, సహదేవ్, జి కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## సీఎం సభ ను విజయవంతం చేసిన ప్రతీ ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు

### -సంగారెడ్డి డిసిసి అధ్యక్షురాలు నిర్మలా జగ్గారెడ్డి



**సంగారెడ్డి బ్యూరో, ఆగష్టు 15 (నినాదం):** సీఎం రేవంత్ రెడ్డి సభ ను విజయవంతం చేసిన ప్రతీ ఒక్కరికి ధన్యవాదాలు అని డిసిసి అధ్యక్షురాలు నిర్మల జగ్గారెడ్డి అన్నారు. సీఎం సభ అనంతరం నిర్మల నిర్మల జగ్గారెడ్డి మాట్లాడుతూ సభ విజయవంతం కోసం కష్టపడ్డ ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఉన్న కాంగ్రెస్ కార్యకర్తలకు, ప్రజలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి మంత్రులు దామోదర్ రాజనర్సింహ, ఉత్తమ్ కుమార్ రెడ్డి లకు ప్రత్యేక ధన్యవాదాలు అని, ఈ కార్యక్రమాన్ని అన్ని తానై ముందుండి నడిపిన జగ్గారెడ్డి కి కూడా ఆమె ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ప్రతిష్టాత్మకమైన స్మార్ట్ రేషన్ కార్డు పంపిణీ కార్యక్ర మాన్ని సంగారెడ్డి నుండి ప్రారంభించడం సంగారెడ్డి ప్రజలకు గర్వ కారణం అని, ఇది చరిత్రలో నిలిచిపోతుందన్నారు. రాష్ట్రం లో స్మార్ట్ రేషన్ కార్డుల తో పాటు పెన్షన్ ల పంపిణీ కార్యక్రమం చేపట్టడం సంతోష కరం అని ఆమె అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.

## ప్రజాసేవలో అధికారులు అంకితభావంతో పనిచేయాలి,

### ఐడీఓసీలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు, జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి.



**హన్మకొండ, ఆగస్టు 15,(నినాదం):** ప్రజాసేవలో అధికారులు అంకితభావంతో పనిచేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్పాయ్ సూచించారు. 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా కలెక్టరేట్‌లోని ఐడీఓసీ కార్యాలయంలో శనివారం స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. జిల్లా కలెక్టర్ చాహాత్ బాజ్‌పాయి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, పోలీస్ గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ, వారి ఆశయాలకు అనుగుణంగా ప్రజాసేవకు అంకితభావంతో పనిచేయాలని అధికారులకు, సిబ్బందికి సూచించారు. జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు సమష్టి కృషి చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ఎన్. రవి, జిల్లా రెవెన్యూ అధికారి శ్రీనివాస్, వివిధ శాఖల జిల్లా అధికారులు, అధికారులు, సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## దేశభక్తి నినాదాలతో మార్మోగిన అంతర్గాం తహసీల్దార్ కార్యాలయం..!!

### 80 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా..

### త్యాగధనుల స్ఫూర్తితో దేశాభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి:

### అంతర్గాం తహసీల్దార్ మాధవరావు





**అంతర్గాం, ఆగస్టు 15 (నినాదం):** పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండలం టీటీఎస్ అంతర్గాంలోని తహసీల్దార్ కార్యాలయంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. తహసీల్దార్ మాధవరావు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, జాతీయ గీతాన్ని ఆలపించారు. అనంతరం స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ దేశభక్తి నినాదాలు చేశారు. త్యాగాల ఫలితమే స్వేచ్ఛా జీవనం,ఈ సందర్భంగా తహసీల్దార్ మాధవరావు మాట్లాడుతూ.. దేశ స్వాతంత్ర్యం కోసం ఎందరో మహనీయులు తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా చేసిన పోరాటాలు, త్యాగాల ఫలితంగానే నేడు మనం స్వేచ్ఛగా జీవిస్తున్నామని అన్నారు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను నేటి తరం ఎప్పటికీ మరువకూడదని సూచించారు. దేశ ప్రగతిలో ప్రతి పౌరుడు తన వంతు బాధ్యతను నిర్వర్తించాలని, ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరేలా అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని తెలిపారు.

**యువతే దేశ భవిష్యత్తుకు దిక్సూచి**

డిప్యూటీ తహసీల్దార్ మల్యాల తిరుపతి మాట్లాడుతూ.. స్వాతంత్ర్య దినోత్సవం కేవలం ఒక వేడుక మాత్రమే కాదని, దేశం పట్ల మన బాధ్యతలను గుర్తుచేసే పవిత్రమైన రోజని పేర్కొన్నారు. యువత విద్య, క్రమశిక్షణ, నిజాయితీ, సేవాభావంతో ముందుకు సాగుతూ దేశాభివృద్ధికి మార్గదర్శకులుగా నిలవాలని పిలుపునిచ్చారు. దేశ సమగ్ర అభివృద్ధి కోసం ప్రజలు, అధికారులు, యువత ఐక్యంగా పనిచేయాలని ఆకాంక్షించారు. దేశభక్తి నినాదాలతో హోరెత్తిన ప్రాంగణంవేడుకల అనంతరం అధికారులు, సిబ్బంది, పోలీస్ సిబ్బంది, ప్రజలు, మీడియా ప్రతినిధులు పరస్పరం స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. దేశభక్తి నినాదాలతో తహసీల్దార్ కార్యాలయ ప్రాంగణం మార్మోగింది. కార్యక్రమంలో తహసీల్దార్, డిప్యూటీ తహసీల్దార్, కార్యాలయ సిబ్బంది, పోలీస్ సిబ్బంది, ప్రజలు, మీడియా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ జన్మదిన వేడుకల్లో సేవా స్ఫూర్తి..!!!

### అంతర్గాం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు షూస్ పంపిణీ

### టీటీఎస్ అంతర్గాం సర్పంచ్ రవి నాయక్ ఆధ్వర్యంలో





**అంతర్గాం ఆగస్టు 15 (నినాదం):** ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ జన్మదినాన్ని పురస్కరించుకుని టీటీఎస్ అంతర్గాం గ్రామంలో సేవా కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామ సర్పంచ్ ఆంగోత్ రవి నాయక్ ఆధ్వర్యంలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు షూస్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులకు షూస్ అందజేసిన నిర్వాహకులు, వారి విద్యాభివృద్ధితో పాటు సంక్షేమానికి అవసరమైన సహకారం అందించడమే కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని తెలిపారు. విద్యార్థులు ఆత్మవిశ్వాసంతో చదువులో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. విద్యార్థుల సంక్షేమమే లక్ష్యంగా...ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ జన్మదిన వేడుకలను పురస్కరించుకుని విద్యార్థులకు ఉపయోగపడే సామగ్రిని అందించడం అభినందనీయమని పలువురు పేర్కొన్నారు. పుట్టినరోజు వేడుకలను సామాజిక సేవా కార్యక్రమాలతో నిర్వహించడం ద్వారా ప్రజలకు, ముఖ్యంగా విద్యార్థులకు ఉపయోగకరమైన సేవలు అందించినట్లు తెలిపారు. విద్యార్థుల అవసరాలను గుర్తించి వారికి అండగా నిలవడం ద్వారా విద్యపై మరింత ఆసక్తి పెంపొందుతుందని, ఇలాంటి సేవా కార్యక్రమాలు నిరంతరం కొనసాగాలని స్థానికులు ఆకాంక్షించారు.

## వ్యవసాయ మార్కెట్ యార్డును అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తాము:యాట గీత





**ఆమనగల్లు, ఆగస్టు 15(నినాదం):** వ్యవసాయ మార్కెట్ను అన్ని విధాలుగా అభివృద్ధి దిశలో నడుపుతామని వ్యవసాయ మార్కెట్ ఛైర్మన్ యాట గీతా నర్సింహా తెలిపారు. ఆమనగల్లు వ్యవసాయ మార్కెట్ యార్డులో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ ఛైర్‌పర్సన్ యాట గీత నర్సింహ ముదిరాజ్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని అన్నారు. రైతుల సంక్షేమం, మార్కెట్ యార్డు అభివృద్ధికి కమిటీ తరఫున నిరంతరం కృషి చేస్తామని తెలిపారు. రైతులకు మెరుగైన సౌకర్యాలు కల్పించడంతో పాటు వారి సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇస్తామని పేర్కొన్నారు. దేశ ప్రగతిలో యువత, రైతులు కీలక పాత్ర పోషించాలని, ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సెక్రెటరీ శ్రీనివాస్ రెడ్డి, మార్కెట్ డైరెక్టర్స్ అంజయ్య గుప్తా వస్పుల శ్రీశైలం, జంగయ్య గౌడ్, యాదయ్య గౌడ్, వెంకట్ రెడ్డి, అజీమ్, శ్యాంసుందర్ రెడ్డి, తాళ్ల రవీందర్, నరేష్ నాయక్, రమేష్ గౌడ్ మరియు మార్కెట్ కమిటీ అధికారులు, సిబ్బంది, వ్యాపారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి సోమవారం మండల స్థాయి ప్రజావాణి



**చిలుకూరు ఆగస్టు15(నినాదం):** చిలుకూరు మండల ప్రజల సమస్యలను స్థానిక మండల స్థాయిలోనే త్వరితగతిన పరిష్కరించేందుకు మండల పరిషత్ అభివృద్ధి అధికారి నోడల్ అధికారిగా ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు ఎంపీడీవో ముక్కపాటి నరసింహారావు ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం స్థానిక మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో 17.08.2026 నుండి ప్రతి సోమవారం ఉదయం 10:00 గంటల నుండి మధ్యాహ్నం 1:00 గంటల వరకు ఈ కార్యక్రమం జరుగుతుందని వెల్లడించారు. ప్రజలు తమ సమస్యలు, విజ్ఞప్తులపై నేరుగా దరఖాస్తులు సమర్పించవచ్చని తెలిపారు. మండల స్థాయి అధికారులు రెవెన్యూ శాఖ,పం చాయతీ రాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ,వ్యవసాయ శాఖ,నీటి పారుదల శాఖ,పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ శాఖ,రహదారులు మరియు భవనముల శాఖ,మండల విద్యా శాఖ,విద్యుత్ శాఖ,వైద్య, ఆరోగ్య శాఖ, ఇందిరమ్మ ఇండ్ల శాఖ,పశు సంవర్ధక శాఖ,స్త్రీ మరియు శిశు సంక్షేమ శాఖ మరియు మిగతా మండల స్థాయి శాఖల వారు అందరూ నిర్ణీత సమయానికి తప్పనిసరిగా హాజరై, ప్రజల నుంచి వచ్చిన అర్జీలను స్వీకరించి సత్వర పరిష్కా రానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పారదర్శకమైన, బాధ్యతా యుతమైన పాలన అందించడమే ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశమని, ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో కోరారు.

## భీమదేవరపల్లిలో ఘనంగా స్వాతంత్ర్య వేడుకలు

### మండలవ్యాప్తంగా రెపరెపలాడిన జాతీయ పతాకం





**భీమదేవరపల్లి ఆగస్టు 15 (నినాదం):** 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు భీమదేవరపల్లి మండలంలో శనివారం ఘనంగా నిర్వహించారు. మండలంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, గ్రామ పంచాయతీల్లో జాతీయ పతాకాలను ఆవిష్కరించి దేశభక్తిని చాటుకున్నారు. భీమదేవరపల్లి తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ రాజేష్, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో వీరేశం జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ముల్కనూరు పోలీస్‌స్టేషన్‌లో ఎస్సై రాజు, వంగర పోలీస్‌స్టేషన్‌లో ఎస్సై దివ్య జెండా ఎగరవేసి స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు నిర్వహించారు. మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల్లో సర్పంచులు జాతీయ పతాకాలను ఆవిష్కరించి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు, ప్రజాప్రతినిధులు, ఉద్యోగులు, గ్రామస్థులు పాల్గొని స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకున్నారు.



## న్యాలట కార్యదర్శి శేఖర్‌కు జిల్లా ఉత్తమ అవార్డు

**చేవెళ్ళ ఆగస్టు 15( నినాదం):** చేవెళ్ల మండలం న్యాలట గ్రామ కార్యదర్శి శేఖర్ ఉత్తమ ప్రతిభకు జిల్లా స్థాయి ఉత్తమ అవార్డు అందుకున్నారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో జిల్లా ఇన్‌చార్జి మంత్రి శ్రీధర్‌బాబు చేతుల మీదుగా పురస్కారం స్వీకరించారు. గ్రామ పంచాయతీ విధుల్లో ప్రతిభ కనబరిచినందుకు ఈ అవార్డు లభించింది.



# నినాదం
## తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం

ఆదివారం
16 ఆగస్టు
2026


# ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



**చింతలమానేపల్లి ఆగస్టు15నినాదం):** చింతలమనేపల్లి మండల కేంద్రంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు శనివారం



ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల తహసీల్దార్ కార్యాలయం, మండల పరిషత్ కార్యాలయాల్లో, మండల పోలీస్ స్టేషన్ లో జాతీయ జెండాలను ఆవిష్కరించి స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను నిర్వహించారు. తహసీల్దార్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్ర మానికి తహసీల్దార్ గేడం ప్రకాష్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ముందుగా ఆయన పోలీసుల గౌరవ వందనం స్వీకరించి, అనంతరం జాతీయ జెండాను ఆవిష్కరించారు. జాతీయ గీతాలావ నతో కార్యక్రమం దేశభక్తి వాతావరణంలో కొనసాగింది. అదేవి ధంగా మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో సత్యనారాయణ జాతీయ జెండాను ఆవిష్కరించారు. అట్లాగే మండల పోలీసు స్టేషన్ లో ఎసై కమలాకర్ జాతీయ జెండాను ఆవిష్కరిచారు. ఈ సందర్భంగా అధికారులు, ప్రజాప్రతినిధులు మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణత్యాగం చేసిన స్వాతంత్ర్య సమరయోధుల సేవలను స్మరించుకున్నారు. వారి త్యాగాల ఫలితంగానే నేడు దేశ ప్రజలు స్వేచ్ఛా జీవిస్తున్నామని పేర్కొన్నారు. స్వాతంత్ర్య సమర యోధుల ఆశయాలను నేటి తరం ఆదర్శంగా తీసుకుని దేశ ప్రగతిలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ప్రజలందరూ దేశ సమైక్యత, సమగ్రతను కాపాడుతూ బాధ్యతాయుత పౌరులుగా వ్యవహరించాలని సూచించారు. చింతలమనేపల్లి మండల ప్రజలం దరికీ సమాజానికి విశిష్టమైన న్యాయమైన సేవలు ఎల్లప్పుడూ అందించినడానికి మరియు వారికి బాధ్యతయుతంగా సమస్యలను పరిష్కరించాటానికి మేము ఎల్లవేళలా అంకితభావంతో పనిచేయ డానికి అందుబాటులో ఉంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ దౌలత్, జాఫర్, జెలందర్, సంధ్య, అఖిల,గ్రామ సర్పంచ్ మేకల పోషక్క, ఉప సర్పంచ్ టొంబ్రే శ్రీనివాస్, పోలీసు అధికారులు, సిబ్బంది, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు. దీంతో చింతలమానేపల్లి మండల కేంద్రంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు దేశభక్తి, జాతీయ స్ఫూర్తితో ఘనంగా ముగిశాయి.

# కాకతీయ పాఠశాలలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు



**మంథని, ఆగస్టు 15 (నినాదం ) :** మంథని పట్టణంలో కాకతీయ పాఠశాలలో స్వతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వ హించారు. కాకతీయ హై స్కూల్ ప్రిన్సిపల్ ప్రదీప్ రెడ్డి జాతీయ జెండా పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎందరో త్యాగదనుల ఫలితమే ఈరోజు ఈ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు జరుపుకుంటున్నామని వారన్నారు. మనకు స్వతంత్రం, స్వేచ్ఛ ఇవి భారతీయులకు దక్కాయంటే దాని వెనుక ఎంతో మంది స్వాతంత్ర్య సమరయోధుల త్యాగం ఉందని వారన్నారు. ఇలా ఎంతో మంది తమ జీవితాలను పణంగా పెట్టి భారతదేశానికి స్వేచ్ఛను ప్రసాదించారు. తమ పోరా టంలో ప్రజల్లో స్వాతంత్ర్య కాంక్ష పెంచేందుకు ఉత్తేజపరిచే ప్రసం గాలను చేశారు. వాళ్ళందరినీ స్మరించుకుంటూ వారికి నివాళు లర్పిస్తూ అందరికీ స్వాతంత్ర దినోత్సవ శు భాకాంక్షలు తెలిపారు. పాఠశాల విద్యార్థులు పాఠశాల నుండి గాంధీ చౌక్ వరకూ భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. విద్యార్థులు జై జవాన్ జై కిసాన్ అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు, పాఠశాల ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, పాల్గొన్నారు.

# 36వ డివిజన్‌లో రెపరెపలాడిన త్రివర్ణ పతాకం



**మంచిర్యాల, ఆగస్టు 15 (నినాదం):** మంచిర్యాల కార్పొరేషన్‌లోని 36వ డివిజన్‌లో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ అగల్ డ్యూటీ రాణి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం జాతీయ జెండాకు గౌరవ వందనం సమర్పించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాల ఫలితంగానే నేడు మనం స్వేచ్ఛా వాయువులు పీలుస్తున్నామని పేర్కొన్నారు. దేశ ప్రగతిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని, ప్రజా సమస్యల పరిష్కారానికి ఐక్యంగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. డివిజన్ అభివృద్ధితో పాటు ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించేందుకు కృషి చేస్తామని తెలిపారు. పరిసరాల పరిశుభ్రత, పారిశుద్ధ్యం, తాగునీరు, రహదారులు తదితర సమస్యలపై ప్రత్యేక దృష్టి సారిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ అగర్ డ్యూటీ రాజుస్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు



**మంథని, ఆగస్టు 15(నినాదం) :** మంథని పట్టణంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మంథని రెవెన్యూ డివిజన్ కార్యాలయంలో ఆర్డీవో సురేష్ జాతీయ జెండా ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశానికి స్వాతంత్ర్యం సాధించేందుకు ఎందరో స్వాతంత్ర్య సమరయోధులు తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పోరాడారని గుర్తు చేశారు. వారి త్యాగాల ఫలితంగానే నేడు మనం స్వేచ్ఛా వాతావరణంలో జీవిస్తున్నామని అన్నారు. స్వాతంత్ర్య సమరయోధుల ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకుని దేశ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. దేశ ప్రగతిలో విద్యార్థులు కీలక పాత్ర పోషించాలని, క్రమశిక్షణ,



దేశభక్తి, బాధ్యతాయుతమైన పౌరసత్వం తో ముందుకు సాగాలని సూచించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలు సద్వినియోగం చేసుకో వాలని కోరారు. అదేవిధంగా తహసిల్దార్ కార్యాలయంలో ఎమ్మార్వో అరిఫుద్దిన్, మంథని సర్కిల్ కార్యాలయంలో బుదే స్వామి, మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్ పర్సన్ ఓడ్నాల శ్రీనివాస్, జాతీయ జెండాకు వందనం సమర్పించారు. పలు ప్రైవేట్ పాఠశాలలో జాతీయ జెండా ఎగరవశారు. ఈవేడుకల్లో అధికారులు, ప్రజాప్రతిని ధులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, ప్రజలు పాల్గొన్నారు

# అట్టడుగుకు అభివృద్ధి చేరాలి

## సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు కలవేన శంకర్



**మంచిర్యాల, ఆగస్టు 15 (నినాదం):** బడుగు, బలహీన వర్గాలకు మౌలిక సదుపాయాలు కల్పించడంలో కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు విఫలమయ్యాయని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కలవేన శంకర్ విమర్శించారు. సీపీఐ నస్పూర్ పట్టణ సమితి ఆధ్వర్యంలో శనివారం 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు నిర్వహించారు. సిర్కే సెంటర్‌లో శంకర్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. స్వాతంత్ర్యం వచ్చి ఎనిమిది దశాబ్దాలు గడిచినా పేదలు, నిరుపేదల జీవితాల్లో ఆశించిన మార్పు రాలేదన్నారు. కనీస వసతులు, ఉపాధి, విద్య, వైద్యం వంటి మౌలిక అవసరాల కోసం అట్టడుగు వర్గాలు ఇప్పటికీ ఇబ్బందులు పడుతున్నాయని పేర్కొన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను ప్రభుత్వాలు అమలు చేసి, సామాజిక న్యాయం దిశగా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. స్వాతంత్ర్య ఉద్యమంలో ప్రాణత్యాగం చేసిన అమరవీరులకు నివాళులర్పించిన ఆయన.. వారి ఆశయాల సాధనకు పాలకులు కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సీపీఐ పట్టణ కార్యదర్శి మిర్యాల రాజేశ్వరరావు, మండల కార్యదర్శి జోగుల మల్లయ్య, సహాయ కార్యదర్శి లింగం రవి, జిల్లా కార్యవర్గ సభ్యులు మేకల దాసు, రేగుంట చంద్రశేఖర్, జిల్లా కౌన్సిల్ సభ్యులు కొట్టే కిషన్‌రావు, దొడ్డిపట్ల రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతిభా ప్రశంసా పత్రం అందుకున్న మంథని ఏడీఈ



**మంథని, ఆగస్టు 15 (నినాదం) :** స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా నిర్వహిం చిన కార్యక్రమంలో ఎన్పీడీసీఎల్ మంథని సబ్ డివిజన్ అసిస్టెంట్ డివిజనల్ ఇంజినీర్ వంగల వెంకటనారాయణ ఉత్తమ ఏడీఈగా ఎంపిక య్యారు. శనివారం హైదరాబాద్ లో జరిగిన కార్యక్రమంలో ఎన్పీడీసీఎల్ చీఫ్ మేనేజింగ్ డైరెక్టర్ కర్నాటి వరుణ్ రెడ్డి చేతుల మీదుగా ఆయన ప్రతిభా ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. విద్యుత్ సరఫరా, వినియోగదారుల సేవలు, రెవెన్యూ వసూళ్లలో విశేష కృషి చేసినందుకు గాను మంథని సబ్ డివిజన్ ఏడీఈ వంగల వెంకటనారాయణకు ఈ అవార్డు దక్కినట్లు అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా సీఎండి కర్నాటి వరుణ్ రెడ్డి మాట్లాడుతూ ఉద్యోగులు మరింత బాధ్యతతో పని చేసి ప్రజలకు నాణ్యమైన సేవలు అందించాలని సూచించారు. ఏడీఈ వంగల వెంకటనారాయణకు ఈ అవార్డు రావడం పట్ల విద్యుత్ ఉద్యోగులు హర్షం వ్యక్తం చేశారు.

# స్నేహ సొసైటీలో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు




**నిజామాబాద్ ప్రతినిధి, ఆగస్టు 15 (నినాదం) :** జిల్లా కేంద్రంలోని స్నేహ సొసైటీ ఫర్ రూరల్ రీ-కన్స్ట్రక్షన్ దివ్యాంగుల పాఠశాలలో శనివారం 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహిం చారు. స్నేహ సొసైటీ కార్యదర్శి ఎస్. సిద్దయ్య, ప్రిన్సిపాల్ జ్యోతి ఆధ్వ ర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా విశ్రాంత ఉత్తమ ప్రధానోపా ధ్యాయులు దాసరి విజయానందరావు, డాక్టర్ సవితారాణి పాల్గొన్నారు. వారు జాతీయ జెండాను ఆవిష్కరించగా అనంత రం జాతీయ గీతాన్ని ఆలపించారు. ఈ సందర్భంగా డాక్టర్ సవితారాణి మాట్లాడు తూ వందల ఏళ్లపాటు బానిస సంకెళ్లలో మగ్గిన భారత ప్రజలు స్వాతంత్ర్యం కోసం ఎన్నో కష్టాలు, ఇబ్బందులు ఎదుర్కొన్నారని తెలిపారు. స్వాతంత్ర్యం నా జన్మహక్కు వంటి నినాదాలతో ఎందరో మహనీయులు తమ ప్రాణాలను సైతం త్యాగం చేశారని గుర్తుచేశారు. శాంతి, అహింసతో పాటు సాయుధ, విప్లవ ఉద్యమాల ద్వారా స్వాతంత్ర్య సమరయోధులు బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా పోరాడారని పేర్కొన్నారు. మహాత్మా గాంధీ అహింసా మార్గంలో ఉద్యమాన్ని నడిపించగా, నేతాజీ సుభాష్ చంద్రబోస్ ఆజాద్ హింద్ ఫౌజ్‌ను ఏర్పాటు చేసి స్వాతంత్ర్యం కోసం పోరాడారని తెలిపారు. అల్లూరి సీతారామరాజు సైతం బ్రిటిష్ వారికి ఎదురొడ్డి వీరోచితంగా పోరాడి ప్రాణత్యాగం చేశారని కొనియాడారు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్ఫూర్తిగా తీసుకొని బాలలు, యువత, పెద్దలు ప్రతి ఒక్కరూ దేశ సమైక్యత, సమగ్రత కోసం బాధ్యతగా పనిచేయాలని దాసరి విజయానంద రావు సూచించారు. ప్రపంచ నలుమూలలా భారతదేశ గొప్పతనాన్ని చాటేలా ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని పిలుపునిచ్చారు. వేడుకల్లో భాగంగా విద్యార్థులు దేశభక్తి గీతాలతో పాటు పలు సాంస్కృతిక కార్యక్రమాలను ప్రదర్శించారు. మానసిక దివ్యాంగులు, అంధ విద్యార్థులకు నిర్వహించిన వివిధ ఆటల పోటీల్లో విజేతలకు ముఖ్య అతిథులు బహుమతులు అందజేశారు. అనంతరం ముఖ్య అతిథులను శాలువాలు, జ్ఞాపికలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో స్నేహ సొసైటీ కార్యదర్శి ఎస్. సిద్దయ్య, అంధుల ప్రత్యేక పాఠశాల ప్రిన్సిపాల్ జ్యోతి, మానసిక దివ్యాంగుల పాఠశాల ప్రిన్సిపాల్ రాజేశ్వరి, కోశాధికారి తాటి సుధాకర్, జాయింట్ సెక్రెటరీ షేర్ల దయానంద్, వర్గ సభ్యులు రమణారెడ్డి, లోకల్ కమిటీ చైర్మన్ బాబా గౌడ్, విశ్రాంత ప్రధానోపాధ్యాయులు నిరంజన్ ప్రసాద్, దాత వేదవతి కులకర్ణి, స్నేహ సొసైటీ ఉపాధ్యాయులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పంద్రాగస్టు నాడు పారిశుధ్య కార్మికులకు యూనిఫామ్ లు



**ధర్మారం ఆగస్టు 15( నినాదం) :** 80 వ స్వాతంత్ర్య దినోత్సవ రోజు న మండలంలోని పత్తిపాక గ్రామంలో సర్పంచ్ మాందాల శ్రావణి హరీష్ ఆధ్వర్యంలో పారిశుద్ధ్య కార్మికులకు లు. గ్రామ పరిశుభ్రత కోసం అహర్నిశలు శ్రమిస్తున్న సేవలను గుర్తించి, వారికి రెండు జతల బట్టలు (యూనిఫాంలు) మరియు రెయిన్ కోట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచి శ్రావణి మరియు ప్రజాప్రతినిధులు మాట్లాడుతూ, గ్రామ పారిశుద్ధ్యం మరియు ప్రజల ఆరోగ్యం కోసం శ్రమిస్తున్న కార్మికుల సంక్షేమానికి ఎల్లప్పుడూ ప్రాధాన్యత ఇస్తామని, వారి సేవలు అభినందనీయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ శ్రావణి హరీష్ మరియు ఫ్యాక్స్ చైర్మన్ నోముల వెంకట్ రెడ్డి, ఉప సర్పంచ్ పూసల మల్లేశం, వార్డు సభ్యులు గాజుల ముని , జోగుల లక్ష్మి- కొమురయ్య , కాంపెల్లి కొమురయ్య, ఏదుల్ల అంజయ్య, కర్నె నరేష్, వెల్మదాసారి అంజమ్మ, జిల్లాల్ల కాంతారాజు, రేషవేణి మహేష్, పంచాయతీ సెక్రటరీ తాళ్ల కిరణ్ కుమార్, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆకుల రాజేందర్ బైరి వెంకన్న నీలం నర్సయ్య బద్దం నర్సింహా రెడ్డి రవీందర్ గౌడ్ జిల్లాల్ల సతీష్ మరియు కారోబార్ రవికుమార్ వేగోళం భాస్కర్ రాజయ్య చంద్రయ్య లు రమేష్ , వివిధ యువజన సంఘాల నాయకులు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# బాధితులకు అండగా ఎమ్మెల్యే..

## రూ. 2 లక్షల విలువైన ట్రై- సైకిళ్ల పంపిణీ!

రూ.10 లక్షలతో ఖబరస్తాన్ ప్రహరీ గోడకు శంకుస్థాపన.

**దమ్మపేట, ఆగస్టు 15(నినాదం):** ప్రజల కష్టసుఖాలు తెలుసుకుంటూ, నియోజకవర్గ సమగ్ర అభివృద్ధే ధ్యేయంగా అశ్వారావుపేట శాసనసభ్యులు జారె ఆదినారాయణ మండలంలో శనివారం విస్తృతంగా పర్యటించారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు విరామం లేకుండా పలు గ్రామాల్లో పర్యటిస్తూ అభివృద్ధి, సంక్షేమ, పరామర్శ కార్యక్రమాల్లో పాల్గొని స్థానిక ప్రజలతో మమేకమయ్యారు. ప్రజలకు ఏ కష్టమొచ్చినా తాను ముందుంటానని, నిరంతరం నియోజకవర్గ ప్రగతి కోసం శ్రమిస్తానని ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు. పర్యటనలో భాగంగా ఎమ్మెల్యే జారె ఆదినారాయణ మొదటగా పట్వారిగూడెం గ్రామాన్ని సందర్శించారు. అక్కడ మైనార్టీల చిరకాల విన్నపాన్ని మన్నిస్తూ, సుమారు 10 లక్షల రూపాయల అంచనా వ్యయంతో నిర్మించనున్న ఖబరస్తాన్ ప్రహరీ గోడ నిర్మాణ పనులకు ఆయన ఘనంగా శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు, అన్ని వర్గాల సంక్షేమానికి పెద్దపీట వేస్తామని హామీ ఇచ్చారు.

**బాధితులకు అండగా.. వికలాంగులకు ట్రై-సైకిళ్లు పంపిణిలి**

అనంతరం సంక్షేమ కార్యక్రమాల్లో భాగంగా వికలాంగులకు, ప్రమాద బాధితులకు ఎమ్మెల్యే అండగా నిలిచారు. రంగువారిగూడెం గ్రామంలో



ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురై కాళ్లు కోల్పోయిన ఎర్ర రాంబాబును ఆయన పరామర్శించారు. అలాగే దమ్మపేట టీటీడీ కళ్యాణ మండపం వద్ద మద్దల గంగా భవాని అనే మహిళను కలిసి వారి ఇద్దరికీ ఒక్కొక్కటి రూ. 1,00,000 చొప్పున మొత్తం రూ. 2 లక్షల విలువైన ఉచిత వికలాంగుల ట్రై-సైకిళ్లను పంపిణీ చేశారు. బాధితులు అధైర్యపడొద్దని, ప్రభుత్వం అన్ని వేళలా ఆదుకుంటుందని భరోసా ఇచ్చారు. ట్రై-సైకిళ్లు అందుకున్న లబ్ధిదారులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ దిశలోనే



అంకంపాలెం గ్రామంలో ఇటీవల మరణించిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అడపా వీర్రాజు పెద్ద కర్మ కార్యక్రమంలో పాల్గొని వీర్రాజు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, గాఢ సానుభూతిని తెలియజేశారు. పార్టీ కోసం కష్టపడిన నాయకుల కుటుంబాలను అన్ని విధాలా ఆదుకుంటామని, ఏ కష్టం వచ్చినా తనే పెద్ద దిక్కుగా ఉంటానని ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమాల్లో స్థానిక కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, ప్రజాప్రతినిధులు, మండల అధికారులు, పార్టీ కార్యకర్తలు, అభిమానులు మరియు గ్రామ ప్రజలు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మండలంలో రెపరెపలాడిన

# మువ్వన్నెల జెండా



**ధర్మారం ఆగస్టు 15 (నినాదం) :** మండలంలో గ్రామ గ్రామాన 80వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఈరోజు జెండా పండగ ఘనంగా నిర్వహించారు. మండల తాసిల్దార్ దురిశెట్టి శ్రీనివాస్ జండా ఎగరవేయగా పోలీస్ స్టేషన్లో ఎస్సై ప్రవీణ్ కుమార్ మండల అభివృద్ధి అధికారి కార్యాలయంలో వేముల సుమలత, మండల విద్యాధికారి కార్యాలయంలో ఎంఈఓ పోతు ప్రభాకర్, మహిళ సమాఖ్య కార్యాలయంలో పోశం, సివిల్ కోర్టు ఆవరణలో జూనియర్ సివిల్ జడ్జి మట్ట సరిత, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ ఈరవేణి రాజ్ కుమార్, మండల పశు వైద్యశాలలో డాక్టర్ అనిల్ కుమార్, మేడారం మరియు ప్రతిపాక ఫ్యాక్స్ చైర్మన్ లు ముత్యాల బలరాం రెడ్డి, నోముల వెంకట్ రెడ్డి, ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రధాన డాక్టర్లు, అలాగే మండలంలో ఉన్న వివిధ పాఠశాలల్లో ఆయా ప్రధానోపాధ్యాయులు మరియు గ్రామాలలో ఆయా సర్పంచ్ లు జెండా పండుగను ఘనంగా జరుపుకున్నారు అలాగే ఒకరికి ఒకరు 80 స్వతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

# నినాదం

## తెలంగాణ ప్రాంతీయం

నిఖార్సైన జర్నలిజం

ఆదివారం
16 ఆగస్టు
2026


## పూర్వ విద్యార్థుల ఆత్మీయ కలయికతో సందడిగా స్వాతంత్ర్య వేడుకలు

**విద్యార్థులు క్రమశిక్షణతో చదివి ఉన్నత స్థాయికి ఎదగాలి: సర్పంచ్ ముంద్రు వెంకట రామకృష్ణ**



**అశ్వాపురం, ఆగస్టు 15(నినాదం):** అశ్వాపురం మండలం నెల్లిపాక బంజరా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఏపీకే శంకర్ అధ్యక్షతన శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గ్రామ పంచాయతీ సర్పంచ్ ముంద్రు వెంకట రామకృష్ణ హాజరై జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ.. విద్యార్థులు మంచిగా చదువుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించి పాఠశాలకు, తల్లిదండ్రులకు, గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.

**ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు నగదు ప్రోత్సాహకం**

గత విద్యా సంవత్సరంలో పదో తరగతి పరీక్షల్లో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు సాధించిన విద్యార్థులను కార్యక్రమంలో ఘనంగా సన్మానించారు. మన్యం మోహన్‌రావు కుమారులు మన్యం రమేష్ రూ.5,016 నగదు ప్రోత్సాహకాన్ని అందజేశారు. విద్యార్థుల్లో విద్య పట్ల మరింత ఆసక్తి పెంచేందుకు ఇలాంటి ప్రోత్సాహకాలు ఎంతో ఉపయోగపడతాయని ఈ సందర్భంగా పలువురు పేర్కొన్నారు.

**పూర్వ విద్యార్థుల ఆధ్వర్యంలో క్రీడా, సాంస్కృతిక కార్యక్రమాలు**

1975–76 విద్యా సంవత్సరంలో పదో తరగతి పూర్తి చేసిన పూర్వ విద్యార్థులు ప్రత్యేకంగా కార్యక్రమంలో పాల్గొన్నారు. పాఠశాల విద్యార్థులకు క్రీడా పోటీలు, సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించి విజేతలకు బహుమతులు అందజశారు. పూర్వ విద్యార్థులు తమ పాఠశాలతో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకుంటూ ప్రస్తుత విద్యార్థులను అభినందించారు. విద్యార్థుల ప్రతిభను ప్రోత్సహించేందుకు తమ వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని తెలిపారు.

**ప్రశ్నించే తత్వాన్ని అలవర్చుకోవాలి**

ఈ సందర్భంగా ఎన్‌ఆర్ఐ కొడాలి యుగేందర్ మాట్లాడుతూ.. విద్యార్థులు క్రమశిక్షణతో చదువుతూ విషయాలను తెలుసుకునే క్రమంలో ప్రశ్నించే అలవాటును పెంపొందించుకోవాలని సూచించారు. తల్లిదండ్రులు, గురువులు, పెద్దలను గౌరవిస్తూ మంచి విలువలను అలవర్చుకోవాలని అన్నారు. విద్యతో పాటు సామాజిక బాధ్యతను కూడా గుర్తించి దేశ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని పిలుపునిచ్చారు.

**బాలికలు ఆత్మస్థైర్యంతో ముందుకు సాగాలి**

గుమ్మెల్ల రజిని మాట్లాడుతూ.. బాలికలు విద్యలో రాణిస్తూ ఆత్మస్థైర్యంతో ముందుకు సాగాలని సూచించారు. చెడు మార్గాల వైపు వెళ్లకుండా క్రమశిక్షణతో నడుచుకోవాలని, జీవితంలో ఎదురయ్యే సమస్యలను ధైర్యంగా ఎదుర్కొంటూ ఉన్నత లక్ష్యాలను సాధించాలని అన్నారు. విద్య ద్వారానే బాలికలు తమ భవిష్యత్తును మరింత ఉన్నతంగా తీర్చిదిద్దుకోవచ్చని పేర్కొన్నారు.

**ఘనంగా పాల్గొన్న పూర్వ విద్యార్థులు, గ్రామస్తులు**

80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో పూర్వ విద్యార్థులు, గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల ప్రభుత్వ ఉద్యోగులు, మహిళలు, గ్రామ యువతీ యువకులు, విద్యార్థినీ విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ప్రముఖ పిల్లల వైద్యులు విజయరావు, కొల్లు మల్లారెడ్డి, కటకం పుల్లయ్య, బొమ్మరాతి ఎల్లయ్య, రమణబాబు, అమరపూరి శివాజీ, భారతి దేవి, రమణకుమారి, కందిమల్ల కృష్ణారెడ్డి, పులసాని రామిరెడ్డి, కొల్లు లింగారెడ్డి, బత్తుల కృష్ణమూర్తి తదితర పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రాంగణంలో దేశభక్తి గీతాలు, సాంస్కృతిక కార్యక్రమాలు, క్రీడా పోటీలతో సందడి నెలకొంది. అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ వారి ఆశయాలకు అనుగుణంగా విద్యార్థులు దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలని పలువురు వక్తలు పిలుపునిచ్చారు. 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు విద్యార్థులు, పూర్వ విద్యార్థులు, గ్రామస్తుల సమక్షంలో దేశభక్తి, ఉత్సాహభరిత వాతావరణంలో ఘనంగా ముగిశాయి.

## మద్యం అమ్మితే జరిమానా

**గ్రామాల్లో బెల్ట్ షాపులు బంద్**

**స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా సరికొత్త నిర్ణయం**



**మంథని, ఆగస్టు 15(నినాదం):** 80 వ స్వాతంత్ర దినోత్సవం వేడుకను పురస్కరించుకొని కన్నాల గ్రామ సర్పంచ్ గుడిసె గట్టయ్య యాదవ్ తీసుకున్న నిర్ణయం అభినందనీయమైనది. కన్నాల గ్రామంలో వచ్చే నెల ఒకటో తారీకు నుండి మద్యం అమ్మితే 50,000 జరిమానా కట్టవలసిందిగా శనివారం స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా పాలకవర్గ సభ్యులతో కలిసి సర్పంచ్ గట్టయ్య తీర్మానం చేశారు. ఆ తీర్మానం కాపీని మంథని పోలీస్, ఎక్సైజ్ కార్యాలయంలో అందించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ గాదె దివ్య సంజీవ్ రెడ్డి, పాలకవర్గ సభ్యులు కృష్ణవేణి, చంద్రు పద్మ, కీర్తన, సంపత్, రజిత, అనిల్, శ్రావణ్, మాజీ సర్పంచ్ పుల్లారెడ్డి, నాయకులు శ్రీనివాస్, రమేష్ రెడ్డి, శ్రీ వెంకటేశ్వర యూత్ సభ్యులు మహేందర్, సురేష్, వంశీ, శేఖర్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు

## ఇల్లందులో ఘనంగా 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

**అమరుల త్యాగఫలమే నేటి స్వేచ్ఛ జీవితానికి నిదర్శనం: ఎమ్మెల్యే కోరం**

**ఇల్లందు, ఆగస్ట్15 (నినాదం ):** 80 స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం వాడవాడలా మువ్వన్నెల జెండాలను ఎగురవేశారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే కోరం కనకయ్య, మున్సిపల్ కార్యాలయంలో చైర్పర్సన్ దొడ్డ కిరణ్ మిత్ర డానియల్, బిఆర్ఎస్ నియోజకవర్గ కార్యాలయంలో సీనియర్ నాయకుడు సిలివేరు సత్యనారాయణ, డీఎస్పీ కార్యాలయంలో డిఎస్పి యు వెంకన్న బాబు, పోలీస్ స్టేషన్ లో సీఐ తాటిపాముల సురేష్, తహసీల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ షా ఖాసీమ్, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో దన్ సింగ్, మునిసిపల్ వార్డులలో ఆయా వార్డు కౌన్సిలర్లు జెండాలను ఎగురవేశారు. అదేవిధంగా 13వ వార్డులో వార్డు కౌన్సిలర్ దండు సారయ్య ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన జెండాను మాజీ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ దిండిగల రాజేందర్ ఎగురవేశారు.





**ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో..** 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా ఇల్లందు ప్రెస్ క్లబ్ లో ప్రధాన కార్యదర్శి తాడూరి శేఖర్ జెండాను ఎగురవేశారు. ఈ కార్య క్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు మాటేటి మధు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్షుడు మాట్లాడుతూ, స్వాతంత్రం ఉద్యమ నాయకులను సుమరించుకుంటూ వారి త్యాగ ఫలాలను గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షుడు గుర్రం రాజేష్, గౌరవ సలహాదారు చాగర్ల సంతోష్, కోశాధికారి గౌరిశెట్టి విజ్ఞాన్, ఉపాధ్య క్షులు ఆవుల భాస్కర్, కల్లేపల్లి రవి, సహాయ కార్యదర్శులు గుగులోతు రాజేష్, రఫీ, చాంద్ పాషా, జర్నలిస్టులు బత్తుల రాధాకృష్ణ, వేమూరి రాజు, సరికొండ ప్రసాద్, అన్నారపు వెంకటేశ్వర్లు, డానియల్, ఏఎస్ రావు, నందు, పాశం రాకేష్, గంట మహేందర్ రెడ్డి, శంకర్ పాల్గొన్నారు.

## నూతన ఎస్ఐ శ్రీకాంత్ రెడ్డిని కలిసిన ఉద్యమకారులు



**వలిగొండ, ఆగస్టు 15 (నినాదం):** వలిగొండ పోలీస్ స్టేషన్ నూతన ఎస్ఐ ఏమి రెడ్డి శ్రీకాంత్ రెడ్డిని శనివారం ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షులు జోగు అంజయ్య, మలిదశ ఉద్యమకారుడు సంగిశెట్టి క్రిస్టఫర్, మీడియా టుడే ప్రెస్ రిపోర్టర్ దంతూరు లక్ష్మయ్య, బీసీ సంఘం మండల అధ్యక్షులు సాయిని యాదగిరిలు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

## స్వాతంత్ర దినోత్సవ వేడుకలలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి



**కుత్బుల్లాపూర్, ఆగస్టు 15 (నినాదం):** స్వాతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి నిజాంపేట మున్సిపల్ పరిధిలోని పలుచోట్ల హాజరై జాతీయ జెండాను ఎగరవేశారు. జాతీయ జెండాకు వందన సమర్పణ చేసి జాతీయ గీతాలాపన చేశారు. ఇందులో భాగంగా నిజాంపేట్ ఇందిరమ్మ కాలనీ ఫేస్ 1, ఫేస్ 2 లలో స్వాతంత్ర దినోత్సవం వేడుకలలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు, డివిజన్ అధ్యక్షులు, కార్యకర్తలు, మహిళా కార్యకర్తలు, కాలనీవాసులు, ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## యాదాద్రి భువనగిరి జిల్లా అభివృద్ధి సంక్షేమ పథకాలే లక్ష్యంగా ప్రభుత్వం అడుగులు

**ప్రజా పాలనలో గుడిసెలు లేని తెలంగాణ**

**80 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో**

**జాతీయ జెండా ఆవిష్కరించిన**

**శాసన మండల చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి**

**యాదాద్రి భువనగిరి ఆగస్ట్ 15 (నినాదం) :** యాదాద్రి భువనగిరి జిల్లా సమగ్ర అభివృద్ధి సంక్షేమ పథకాలే లక్ష్యంగా ప్రభుత్వం అడుగులు వేస్తుందని శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి అన్నారు. శనివారం 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు జిల్లా కేంద్రంలోని స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథులుగా శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి, జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి, జిల్లా ఎస్పీ ఆకాంక్ష యాదవ్ పాల్గొని జాతీయ జెండా ఆవిష్కరించి జాతీయ గీతాన్ని ఆలపించారు. ముందుగా అమరవీరులకు నివాళులు అర్పించి వారి సేవలను గుర్తు చేశారు. ఈ సందర్భంగా మాట్లడుతూ స్వాతంత్ర్య సమరయోధులకు, జిల్లా ప్రజలకు, ప్రజాప్రతినిధులకు, న్యాయమూర్తులకు, అధికారులు, ఉద్యోగులకు, కర్షకులు, కార్మికులు, పాత్రికేయులు, విద్యార్థినీ విద్యార్థులకు 80వ భారత స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రపంచ చరిత్రలో ఆగస్టు 15వ తేదీకి విశిష్ట స్థానం ఉందని, సుమారు రెండు శతాబ్దాల బ్రిటిష్ పాలన నుంచి మన దేశానికి స్వాతంత్ర్యం లభించిన పవిత్రమైన రోజు అన్నారు. దేశ స్వాతంత్ర్యం కోసం ఎందరో మహనీయులు తమ ప్రాణాలను సైతం త్యాగం చేశారని వారి త్యాగాలకు ఈ సందర్భంగా గుర్తు చేశారు. వారి ఆదర్శాలను స్ఫూర్తిగా తీసుకొని, దేశ అభివృద్ధి, ప్రజా సంక్షేమం, సామాజిక న్యాయం కోసం మనమందరం ఐక్యంగా పనిచేయాలని పూజ్య బాపూజీ కలలుగన్న గ్రామ స్వరాజ్యాన్ని సాకారం చేయడానికి కృషి చేద్దామన్నారు. ఈ సందర్భంగా తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సంక్షేమశీ కోసం జిల్లాలో అమలు చేస్తున్న వివిధ అభివృద్ధి పథకాలు, సంక్షేమ కార్యక్రమాల ప్రగతిని వినిపిస్తూ 99 రోజుల "ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక" తెలంగాణ ప్రభుత్వం ప్రజల సంక్షేమం, అభివృద్ధి, సుపరిపాలన లక్ష్యంగా 2026 మార్చి 6 నుండి జూన్ 12 వరకు 99 రోజుల "ప్రజాపాలన -- ప్రగతి ప్రణాళిక"ను నిర్వహించి పరిశుభ్రత, వ్యవసాయం, విద్య, వైద్యం, తాగునీరు, మౌలిక వసతులు, ఉపాధి, సంక్షేమ రంగాల్లో అభివృద్ధి సాధిస్తూ, ప్రజల సమస్యలను క్షేత్రస్థాయిలో గుర్తించి సత్వర పరిష్కారాలు అందించటం జరిగిందని ఆయన అన్నారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వ పాఠశాలల్లో అల్పాహార పథకాన్ని విస్తరించడంతో పాటు, ప్రభుత్వ కళాశాలల్లో విద్యార్థులకు అల్పాహారం, మధ్యాహ్న భోజనం అందించే కార్యక్రమాన్ని చేపడుతోందని, అలాగే ప్రభుత్వ పాఠశాలల్లో ఎలిమెంటరీ స్కూళ్ల ఏర్పాటు ద్వారా నాణ్యమైన విద్యను మరింత చేరువ చేస్తోందని తెలిపారు. పేదలకు ఆహార భద్రత, మహాలక్ష్మి పథకం, గృహ జ్యోతి, రైతు భరోసా, రైతు బీమా, పంటల వైవిధ్యీకరణ, ఉద్యానవనాలు, పేదలకు ఇందిరమ్మ ఇండ్లు, సామాజిక భద్రత, వ్యవసాయం, సాగునీటి రంగం, వికసిత్ భారత్, చేయూత పథకం, వికలాంగుల సంక్షేమం, రోడ్లు మౌలిక వసతుల కల్పన జిల్లా సమగ్ర అభివృద్ధి గణాంకాలతో వివరించారు. ప్రజా పాలనలో నేడు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం "గుడి సెలేని రాష్ట్రం" సాధనే లక్ష్యంగా, ఇందిరమ్మ ఇళ్ల పథకం రెండో దశలో 2 లక్షల 50 వేల ఇళ్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టడం ఎంతో గర్వకారణమని పేద, నిరుపేద కుటుంబాలకు సొంతింటి కలను సాకారం చేయాలనే ప్రభుత్వ సంకల్పానికి ఇది మరో ముందడుగు. సామాజిక భద్రత, సుస్థిర అభివృద్ధి మరియు ప్రతి కుటుంబానికి గౌరవప్రదమైన నివాసం కల్పించే దిశగా ఈ కార్యక్రమం కీలక మైలురాయిగా నిలుస్తుందని అన్నారు. ముందుగా గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం ఉత్తమ అవార్డులు అందజేసి ప్రభుత్వ పథకాలు లబ్దిదారులకు అందజేశారు. స్వతంత్ర దినోత్సవం సందర్భంగా వివిధ పాఠశాల విద్యార్థుల వేశాదరణలు ఆట పాటలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు ప్రజా సంఘాలు, విద్యార్థులు, ప్రజా ప్రతినిధులు నాయకులు, పట్టణ పౌరులు తదితరులు పాల్గొన్నారు.





## జాతీయ జెండాను ఆవిష్కరించిన మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్



**కుత్బుల్లాపూర్, ఆగస్టు 15 (నినాదం):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం జీడిమెట్ల సర్కిల్ లో గల గణేష్ నగర్ లో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు మాజీ శాసనసభ్యులు కూన శ్రీశైలం గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం జాతీయ పతాకానికి వందనం చేసి, దేశ ప్రజలకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ, దేశ స్వాతంత్ర్యం కోసం ఎందరో మహనీయులు తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పోరాడారని, వారి అపారమైన త్యాగాలు, ధైర్యసాహసాలు భారతదేశ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయాయని పేర్కొన్నారు. స్వేచ్ఛా భారతదేశంలో మనం అనుభవిస్తున్న ప్రతి హక్కు, ప్రతి స్వాతంత్ర్యానికి వెనుక ఎందరో స్వాతంత్ర్య సమరయోధుల త్యాగం ఉందని తెలిపారు. స్వాతంత్ర్యం అనేది కేవలం విదేశీ పాలన నుంచి విముక్తి పొందడం మాత్రమే కాదని, దేశ అభివృద్ధి, ప్రజల సంక్షేమం, సామాజిక సమానత్వం, సోదరభావం ప్రజాస్వామ్య విలువలను కాపాడుకోవడం కూడా ప్రతి పౌరుడి బాధ్యత అని ఆయన అన్నారు. దేశ ఐక్యత, సమగ్రతకు ప్రతి ఒక్కరూ కట్టుబడి ఉండాలని, కులమతాలకు అతీతంగా భారతీయులుగా ఐక్యంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ బొడ్డు వెంకటేశ్వర రావు, దుర్గ రావు, లింగం యాదవ్, వెంకటేశ్ యాదవ్, నరసింహ రెడ్డి, భాస్కర్ గౌడ్, గణేష్, యాదగిరి, మురళి తదితరులుతొ పాటు కాలనీ సంక్షేమ సంఘాల ప్రతినిధులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## విద్యాసంస్థలో తీజ్ వేడుకలపై అభ్యంతరం


**అనుమతులపై స్పష్టత ఇవ్వాలని ఏఎస్పీ డిమాండ్**



**గుండాల, ఆగస్టు 15 (నినాదం):** గుండాల ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్ లో తీజ్ పండగ కార్యక్రమం నిర్వహించడంపై ఆదివాసి సంక్షేమ పరిషత్ అభ్యంతరం వ్యక్తం చేసింది. ఈ కార్యక్రమానికి తెలంగాణ ప్రభుత్వం లేదా సంబంధిత ఈఎంఆర్ఎస్ ఉన్నతాధికారుల అనుమతులు, ఆదేశాలు ఉన్నాయా అనే విషయాన్ని అధికారులు స్పష్టం చేయాలని డిమాండ్ చేసింది. ఆగస్టు 15న ఆదివాసి సంక్షేమ పరిషత్ గుండాల ఆధ్వర్యంలో అత్యవసర సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి సనప విష్ణు హాజరై మాట్లాడారు. గుండాల ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్ లో వివిధ వర్గాలకు చెందిన విద్యార్థులు చదువుతున్నందున, పాఠశాలలో నిర్వహించే కార్యక్రమాలు అన్ని వర్గాల విద్యార్థుల సంస్కృతి, సంప్రదాయాలను గౌరవించే విధంగా ఉండాలని అన్నారు. అనుమతులు లేకుండా తీజ్ కార్యక్రమం నిర్వహించి ఉంటే సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కోరారు. తప్పిదం నిర్ధారణ అయితే ప్రిన్సిపాల్‌ను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. ప్రస్తుతం లంబాడ--ఆదివాసి రిజర్వేషన్ అంశంపై చర్చలు, ఉద్యమాలు కొనసాగుతున్న నేపథ్యంలో విద్యాసంస్థల్లో వివాదాలకు దారితీసే కార్యక్రమాల విషయంలో అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. అదేవిధంగా ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్ లో విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడం, విద్యా ప్రమాణాలను మెరుగుపరచడంపై అధికారులు దృష్టి పెట్టాలని తెలిపారు. విద్యార్థులు చదువులో వెనుకబడకుండా, మధ్యలోనే పాఠశాల నుంచి టీసీలు తీసుకుని వెళ్లే పరిస్థితులు రాకుండా విద్యా వ్యవస్థను బలోపేతం చేయాలని కోరారు. తమ డిమాండ్లపై అధికారులు తక్షణమే స్పందించకపోతే విద్యార్థుల తల్లిదండ్రులు, ఆదివాసి సమాజాన్ని సమీకరించి గుండాల ఈఎంఆర్ఎస్ ఎదుట ప్రజాస్వామ్య పద్ధతిలో ఆందోళన చేపడతామని ఆదివాసి సంక్షేమ పరిషత్ హెచ్చరించింది. ఈ సమావేశంలో మండల ప్రధాన కార్యదర్శి కల్తీ లక్ష్మణ్, నాగరాజు, బుచ్చయ్య, లిపిన్ పాల్గొన్నారు.

## తల్లాడ పోలీస్ స్టేషన్‌లో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**జాతీయ జెండా ఆవిష్కరణ చేసిన ఎస్ ఐ వెంకటకృష్ణ**



**తల్లాడ, ఆగస్టు 15 (నినాదం ):** తల్లాడ పోలీస్ స్టేషన్‌లో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై వెంకటకృష్ణ జాతీయ జెండాను ఆవిష్కరించి, జెండాకు వందనం చేశారు. అనంతరం పోలీస్ సిబ్బందికి, ప్రజలకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై వెంకటకృష్ణ మాట్లాడుతూ. దేశ స్వాతంత్ర్యం కోసం ఎంతోమంది సమరయోధులు చేసిన త్యాగాలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని అన్నారు. దేశ ఐక్యత, సమగ్రతను కాపాడుతూ బాధ్యతాయుతమైన పౌరులుగా వ్యవహరించాలని సూచించారు. ప్రజల భద్రత, శాంతిభద్రతల పరిరక్షణలో పోలీసులు నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటారని తెలిపారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొని జాతీయ జెండాకు వందనం చేశారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం లో పోలీస్ సిబ్బంది లు తదితరులు పాల్గొన్నారు

## ఆమనగల్లు డివిజన్‌లో గీత కార్మికులకు ఉచిత ఈత, ఖర్జూర మొక్కల పంపిణీ




**ఆమనగల్లు, ఆగస్టు 15(నినాదం):** ఆమనగల్లు ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని నాలుగు మండలాల్లో వనమహోత్సవంలో భాగంగా గీత కార్మికులు మరియు సొసైటీల కోసం ప్రభుత్వం ఉచితంగా ఈత మరియు ఖర్జూర మొక్కలను అందజేస్తోంది. ఆమనగల్, కడ్తాల్, మాడుగుల మండలాల్లో ఈత మొక్కలు 9000 మరియు ఖర్జూర మొక్కలు 8000 అందుబాటులో ఉన్నట్లు ఎక్సైజ్ సిఐ బద్యనాథ్ చౌహాన్ తెలిపారు. . గౌడ కులస్తులు మరియు గీత కార్మికులు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఆసక్తి ఉన్న రైతులు, తమ పట్టా పాస్ బుక్ జిరాక్స్ మరియు ఆధార్ కార్డును సమర్పించి ఈ మొక్కలను ఉచితంగా పొందవచ్చని సూచించారు.

## ఏకగ్రీవంగా కర్దనూరు గ్రామ అంబేద్కర్ సంఘము ఎన్నిక

### అధ్యక్షుడిగా బేగరి లక్ష్మి నారాయణ



**పటాన్చెరు, ఆగస్టు 15 (నినాదం) :** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ యువజన సంఘం పటాన్చెరు నియోజకవర్గంలోని ముత్తంగి డివిజన్ కర్ధనూర్ గ్రామంలో నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. నూతన అధ్యక్షుడిగా బేగరి లక్ష్మీనారాయణ మాట్లాడుతూ నా మీద నమ్మకం ఉంచి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ యువజన సంఘానికి నూతన అధ్యక్షునిగా ఎన్నుకున్న కమిటీకి కృతజ్ఞత తెలుపుతూసంగం అభివృద్ధికై సహకరిస్తానని తెలుపుతున్నాను. అధ్యక్షునిగా బెదిరి లక్ష్మీనారాయణ. ఉపాధ్యక్షులుగా గౌరి ప్రవీణ్ కుమార్ జనరల్ సెక్రెటరీ గౌరీ మహేష్ కుమార్, జాయింట్ సెక్రటరీలుగా నిరుడి దిలీప్, శ్రవణ్, వర్కింగ్ ప్రెసిడెంట్ గా గణపురం ప్రసన్నకుమార్, ట్రెజరర్ గా నిరుడి నటరాజ్, ఆర్గనైజింగ్ సెక్రటరీ గా జోగు వెంకటేష్, గణపురం నవీన్, క్రీడాల సెక్రటరీ గా బేగరి వర్షిత్, కార్యవర్గ సభ్యులు గా గౌరీ రోహిత్, కాంజర్ల నవీన్ రాజు,బేగరి ప్రవీణ్, గౌరీ తారక్, భరత్ లను, ఏకగ్రీవంగా ఏనుకోవడం జరిగింది.

## జాతీయ జెండా ఎగరేయకుండా అరెస్ట్ చేయడం కాంగ్రెస్ ప్రభుత్వ నియంతత్వ పాలనకు పరాకాష్ట....

### బీజేపీ సంగారెడ్డి జిల్లా అధ్యక్షురాలు గోదావరి



**పటాన్చెరు, ఆగస్టు 15(నినాదం):** సంగారెడ్డి జిల్లాలో ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా, కొత్త స్మార్ట్ రేషన్ కార్డులపై ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఫోటో ముద్రించాలని డిమాండ్ చేస్తూ జాతీయ జెండా ఎగరేయడానికి వెళ్తున్న బీజేపీ నాయకులను, కార్యకర్తలను పోలీసులు ముందస్తు అరెస్టు చేయడం అత్యంత దుర్మార్గమని బీజేపీ సంగారెడ్డి జిల్లా అధ్యక్షురాలు గోదావరి అన్నారు. సంగారెడ్డి జిల్లా కేంద్రంలోని బీజేపీ కార్యాలయంలో తనతో పాటు పార్టీ నాయకులను పోలీసులు అక్రమంగా అరెస్ట్ చేయడాన్ని ఆమె తీవ్రంగా తప్పుపట్టారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల రోజున దేశభక్తిని చాటుకుంటూ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించకుండా అడ్డుకోవడం, ఎక్కడికక్కడ గృహ నిర్బంధాలు మరియు అక్రమ అరెస్టులకు పాల్పడడం రేవంత్ రెడ్డి ప్రభుత్వ నియంతత్వ ధోరణికి పరాకాష్ట అని మండిపడ్డారు. ప్రజాస్వామ్యంలో నిరసన తెలిపే హక్కును, కనీసం జాతీయ జెండా ఎగరేసే స్వేచ్ఛను కూడా కాలరాసే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవహరిస్తోందని ఆరోపించారు. రాష్ట్రంలో అప్రజాస్వామిక పాలన సాగిస్తూ ప్రతిపక్షాల గొంతు నొక్కాలని చూస్తే ప్రజలు చూస్తూ ఊరుకోరని హెచ్చరించారు. దేశంలోని పేద ప్రజలకు అంత్యోదయ అన్నయోజన పథకం ద్వారా కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం ఉచితంగా బియ్యం అందిస్తుంటే, రాష్ట్రంలో కొత్తగా జారీ చేసే రేషన్ కార్డులపై ప్రధాని మోడీ ఫోటో ముద్రించడానికి కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు భయపడుతోందని ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వ నిధులతో, పేదల సంక్షేమం కోసం అమలు చేస్తున్న పథకాలకు తగిన గుర్తింపు ఇవ్వాల్సిందేనని స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం నియంతత్వ పోకడలను అవలంబిస్తోందన్నారు. అక్రమంగా అరెస్ట్ చేసిన బీజేపీ నాయకులందరినీ వెంటనే బేషరతుగా విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ, అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరని, ప్రజా సమస్యలపై బీజేపీ పోరాటం నిరంతరం కొనసాగుతుందన్నారు.

## బొల్లారం డివిజన్‌లో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

### మహిళలకు చీరలు పంపిణీ చేసిన కాట సుధా శ్రీనివాస్ గౌడ్



**పటాన్చెరు, ఆగస్టు 15 (నినాదం):** 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను బొల్లారం డివిజన్‌లో మా అంబి మహిళా సేవా సమితి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు సంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కాటా సుధా శ్రీనివాస్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి జాతీయ గీతాన్ని ఆలపించారు. అనంతరం స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ వారికి ఘన నివాళులర్పించారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా కాట సుధా శ్రీనివాస్ గౌడ్ చేతుల మీదుగా మహిళలకు చీరలను పంపిణీ చేశారు. మహిళల సంక్షేమం, సాధికారతకు ప్రాధాన్యతనిస్తూ సేవా కార్యక్రమాలను కొనసాగిస్తున్న మా అంబి మహిళా సేవా సమితిని ఆమె అభినందించారు.

# గీతంలో ఉత్సాహంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

### ఆకట్టుకున్న కవాతు, సాంస్కృతిక కార్యక్రమాలు

**పటాన్చెరు, ఆగస్టు 15 (నినాదం):** గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం, హైదరాబాదులోని గాంధీజీ విగ్రహం వద్ద 80 స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను శుక్రవారం దేశభక్తితో, ఉత్సాహంగా, ఉద్వేగంతో జరుపుకున్నారు. ఈ వేడుకలు దేశానికి, దాని గొప్ప స్వేచ్ఛా వారసత్వానికి ఉత్సాహభరితమైన నివాళిగా విద్యార్థులు, ఉన్నతాధికారులు,అధ్యాపకులు, సిబ్బందిని ఒకచోట చేర్చాయి.వందేమాతరం' జాతీయ గీతం ఆలపించడంతో ఈ కార్యక్రమం ప్రారంభమైంది. అనంతరం జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, 'జన గణ మన' జాతీయ గీతాన్ని ఆలపించారు. గీతం హైదరాబాదు అదనపు ఉప కులపతి ప్రొఫెసర్ డి.ఎస్. రావు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, సభికులను ఉద్దేశించి ప్రసంగించారు. స్వాతంత్ర్యం తరువాత ఎదుర్కొన్న సవాళ్ల నుంచి భారతదేశం సాధించిన గణనీయమైన పురోగతి, వివిధ రంగాలలో పెరుగుతున్న స్వావలంబన వరకు సాగిన అద్భుతమైన ప్రయాణాన్ని ఆయన ఈ సందర్భంగా వివరించారు. ఆర్థిక స్వాతంత్ర్యం సాధించడం ఒక ముఖ్యమైన జాతీయ లక్ష్యంగా మిగిలి ఉందన్నారు. ఆవిష్కరణలు, పరిశోధనలు, వ్యవస్థాపకత ద్వారా యువతరం తమ వంతు సహకారం అందించాలని ఆయన పిలుపునిచ్చారు. దేశ నిర్మాణాన్ని ముందుకు తీసుకెళ్లి, మరింత బలమైన, ఆర్థికంగా స్వయం సమృద్ధి గల భారతదేశం కోసం కృషిచేయాలని ఆయన విద్యార్థులను కోరారు. ఈ వేడుకలలో క్రమశిక్షణ, అంకితభావం, జాతీయ భావనను ప్రదర్శిస్తూ ఎన్.సి.సి. క్యాడెట్లు, ఎన్.ఎస్.ఎస్. వాలంటీర్లు, విశ్వవిద్యాలయ భద్రతా సిబ్బంది ఒక లాంఛనప్రాయ కవాతు నిర్వహించారు. సాంస్కృతిక



కార్యక్రమాలలో భాగంగా,కళాకృతి స్టూడెంట్స్ క్లబ్ వారి శాస్త్రీయ నృత్య ప్రదర్శన, భద్రతా సిబ్బంది దేశభక్తి గేయాలకు చేసిన నృత్యాలు ఆహూతులను అలరించి, పండుగ వాతావరణాన్ని మరింత పెంచాయి.వేడుకలలో భాగంగా, విశ్వవిద్యాలయానికి అంకితభావంతో సేవలందించిన భద్రతా సిబ్బందికి ప్రశంసా పత్రాలను అందజేశారు. క్రమశిక్షణ, నాయకత్వం, దేశ సేవ పట్ల నిబద్ధతకు నిదర్శనంగా, ఈ కార్యక్రమంలో ఎన్.సి.సి. క్యాడెట్ల ర్యాంక్ ప్రదానోత్సవం కూడా జరిగింది. స్టూడెంట్ లైఫ్ బృందం నిర్వహించిన ఈ వేడుకలు అల్పాహారంతో ముగిశాయి. ఈ కార్యక్రమం స్వేచ్ఛ, ఐక్యత, దేశభక్తి, బలమైన భారతదేశ నిర్మాణానికి సామూహిక బాధ్యత వంటి విలువలతో పాల్గొన్నవారిని ఉత్తేజపరిచింది.

## దేశ స్వాతంత్ర్యం కోసం త్యాగం చేసిన పూజ్యులను స్మరించుకుందాం

- కీసర సర్కిల్ డిప్యూటీ కమిషనర్ రామలింగం

**జవహర్ నగర్, ఆగస్టు 15 (నినాదం):** దేశ స్వాతంత్ర్యం కోసం త్యాగం చేసిన పూజ్యులను స్మరించుకుందామని సమగ్ర సమాన భారత నిర్మాణానికి ముందడుగు వేద్దామని స్వేచ్ఛ కోసం త్యాగాలు చేసిన మహానుభావులకు వందనాలని కీసర సర్కిల్ డిప్యూటీ కమిషనర్ జి. రామలింగం పేర్కొన్నారు. 80వ భారత దేశ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా కీసర సర్కిల్ ఆఫీస్ నందు శనివారం కీసర సర్కిల్ డిప్యూటీ కమిషనర్ జి. రామలింగం జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత మాత ముద్దు బిడ్డలుగా వేలాదిమంది తమ ప్రాణాలను బలంగా పెట్టి భారతమాత దశ దిశలను కీర్తి పెంచడం కోసం బుల్లెట్ల వర్షంలో రక్తం చిందిస్తూ కూడా భారత్ మాతాకీ జై అంటూ నినదించిన మన బిడ్డలు ఎందరో ఉన్నారన్నారు. ఉరి కంభం ఎక్కి కూడా భయపడకుండా భగత్ సింగ్ రాజు గురు సుఖదేవ్ చంద్రశేఖర్ ఆజాద్ లాంటి ఆనాటి యోధులు దేశం కోసం ప్రాణత్యాగం చేశారని ఉరి కంభం మీద నిలబడి కూడా దేశం కోసం గర్జించిన ఆనాటి అమరవీరులు చిందించిన రక్తం వారు చేసిన త్యాగాల ఫలితంగానే మనకు ఈ స్వాతంత్రం లభించిందని చెప్పారు. కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు కచ్ నుండి అరుణాచలం వరకు భాషలు వేరైనా సంస్కృతులు వేరైనా భారత మాత ముద్దు బిడ్డలుగా మనమంతా ఒక్కటిగా నిలబడదామని అఖండ భారతదేశాన్ని ముందుకు



నడిపించే యువతే నేటి తరానికి ఆదర్శమన్నారు. ఈతరం ఆనాటి త్యాగాలు ఎన్నటికీ మర్చిపోకూడదని వాటిని గుండెల్లో పెట్టుకోవాలని దేశమంటే కేవలం అభిమానం మాత్రమే కాదని దేశం అంటే బాధ్యత అన్నారు. గుండెల మీద మువ్వన్నెల జెండాను సగర్వంగా ధరించి దేశ స్వాతంత్రాన్ని దేశ సమగ్రతను కాపాడుట కోసం ఈతరం అంతా కలిసికట్టుగా ముందుకు పోవాలని పిలుపునిచ్చారు. దేశంలో ఈ రోజున గ్రామ గ్రామాన బస్తీ బస్తీలో కవాతు చేస్తూ భారత మాతాకీ జై అంటూ నిలదీస్తున్న యువతకు భారత ప్రజానీకానికి వందనాలని తెలిపారు. అనంతరం జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ డబ్ల్యు ఎం డి. సంతోష్, ఏఎంసీలు చంద్రశేఖర్, గంగన్న, ప్రజాప్రతినిధులు, సీనియర్ అసిస్టెంట్లు, జూనియర్ అసిస్టెంట్లు, వార్డ్ ఆఫీసర్స్, ఆపరేటర్స్, సర్కిల్ సిబ్బంది తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



**అల్వాల్, ఆగస్టు 15 (నినాదం):** 80 స్వాతంత్ర దినోత్సవ వేడుకలను పాల్గొని పలు ప్రభుత్వ కార్యాలయాలు, కాలనీలు, ప్రధాన కూడళ్లలో ముఖ్య అతిథిగా పాల్గొని జాతీయ జెండాలను ఆవిష్కరించారు. మున్సిపల్ అధికారులు, సిబ్బంది, మాజీ కార్పొరేటర్లు, బీఆర్ఎస్ నాయకులు, వివిధ కాలనీల సంక్షేమ సంఘాల ప్రతినిధులు, మహిళలు, యువత, స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీ మర్రి రాజశేఖర్ రెడ్డి అల్వాల్ మున్సిపల్ కార్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరించి స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో పాల్గొన్నారు. అనంతరం అల్వాల్ మీ సేవా సెంటర్ సమీపంలోని తెలంగాణ తల్లి విగ్రహ వద్ద జాతీయ జెండాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ దేశ అభివృద్ధి, ప్రజా సంక్షేమం కోసం ప్రతి ఒక్కరూ బాధ్యతగా పనిచేయాలని పిలుపునిచ్చారు. మల్కాజ్‌గిరి నియోజకవర్గంలో ప్రజలకు అవసరమైన మౌలిక వసతుల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమాల్లో అల్వాల్ మున్సిపల్ ఏఎంసీ హేమలత, మున్సిపల్ అధికారులు, సిబ్బంది, మాజీ కార్పొరేటర్లు శ్రీమతి శాంతి శ్రీనివాస్ రెడ్డి, సబితా, అనిల్ కిషోర్ గౌడ్, తోట నరేందర్ రెడ్డి, డోలి రమేష్, శ్రీధర్ గౌడ్, లక్ష్మణ్ యాదవ్,సయ్యద్ మోసిన్ , పవన్, రేవంత్, ప్రశాంత్, అనిల్, జక్కుల కిరణ్ ముదిరాజ్, కిషన్, సతీష్, మణిరత్నం, నర్సింగ్ రావు తదితర బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, యువకులు, మహిళలు, కాలనీ సంక్షేమ సంఘాల నాయకులు, స్థానికులు పాల్గొన్నారు.

## కోర్టులో ఘనంగా స్వాతంత్ర్య వేడుకలు

- జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన జడ్జి అరుణ్ కుమార్
- స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకోవాలి
- దేశ సమగ్ర అభివృద్ధిలో ప్రతిఒక్కరూ భాగస్వాములు కావాలి
- జిల్లా ప్రధాన న్యాయమూర్తి కర్ణ కుమార్, స్పెషల్ పోక్సో ఎడిజె న్యాయమూర్తి శ్రీనివాస్, ఫోర్త్ ఎడిజె న్యాయమూర్తి జయరాం



**ఆమనగల్లు, ఆగస్టు15(నినాదం):** ఆమనగల్లు జూనియర్ సివిల్ జడ్జ్ ఆవరణలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి జిల్లా ప్రధాన న్యాయమూర్తి కర్ణ కుమార్, స్పెషల్ పోక్సో ఎడిజె న్యాయమూర్తి శ్రీనివాస్, ఫోర్త్ ఎడిజె న్యాయమూర్తి జయరాం రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. దేశ స్వాతంత్ర్యం కోసం ఎంతోమంది మహనీయులు చేసిన త్యాగాలను ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలని అన్నారు. యువత దేశ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని సూచించారు. రాజ్యాంగం కల్పించిన హక్కులతో పాటు ప్రతి పౌరుడు తన బాధ్యతలను కూడా నెరవేర్చాలని పేర్కొన్నారు. బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రీడా పోటీల విజేతలకు వారు బహుమతులు అందజేశారు. అనంతరం నూతన కోర్టు భవన నిర్మాణానికి కేటాయించిన స్థలాన్ని సివిల్ జడ్జ్ అరుణ్ కుమార్, న్యాయవాదులతో కలిసి పరిశీలించారు.. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు అండేకర్ యాదిలాల్ సీనియర్ న్యాయవాదులు లక్ష్మణ శర్మ, మల్లేపల్లి జగన్, ఆమనగల్లు జూనియర్ కోర్టు సూపరింటెండెంట్ మురళీకృష్ణ పబ్లిక్ ప్రాసిక్యూటర్ కార్తీక్, బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు శేఖర్, సంయుక్త కార్యదర్శి మధు గౌడ్, ప్రధాన కార్యదర్శి విజయ్ కుమార్ గౌడ్, కోశాధికారి మల్లేష్. గ్రంథాలయ సెక్రటరీ గణేష్ గౌడ్. క్రీడా కార్యదర్శి సంతోష్ కుమార్ , కార్యవర్గ సభ్యులు దేవేందర్ గౌడ్, సర్దార్ నాయక్, సీనియర్ న్యాయవాదులు జగన్ గౌడ్, రామకృష్ణ, కొప్పు కృష్ణ, మల్లేష్, ఆంజనేయులు,బీక్య నాయక్, శిరీష్, రమేష్, శివ,శ్రీనివాస్, ప్రభు నాయక్, శ్రీశైలం, రామ చంద్రయ్య, లక్ష్మణ్, శివశంకర్, మహేశ్వర్, అజయ్ కుమార్, నరేందర్, శిరీష, శైలజ, మమత తదితరులు ఉన్నారు.

## భారతి నగర్, రామచంద్రాపురం డివిజన్‌లో ఘనంగా 80వ భారత స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



**రామచంద్రాపురం, ఆగస్టు 15(నినాదం) :** ఈరోజు 80వ భారత స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా భారతి నగర్, రామచంద్రాపురం డివిజన్లలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు అత్యంత ఘనంగా నిర్వహించబడ్డాయి. పటాన్‌చెరు నియోజకవర్గ భారత రాష్ట్ర సమితి పార్టీ ఇంచార్జ్ ఆదర్శ్ రెడ్డి , భారతి నగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ సింధు ఆదర్శ్ రెడ్డి పలు ప్రాంతాల్లో ఉత్సాహంగా జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ వేడుకల్లో భాగంగా, రామచంద్రాపురం మహా నగర పాలక సంస్థ కార్యాలయంలో శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తో కలిసి వారు జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం ఎల్.ఐ.జి కాలనీలోని విద్యా భారతి ఉన్నత పాఠశాల, ఎం.ఐ.జి కాలనీ వాణి విద్యా నికేతన్ పాఠశాల, సీనియర్ సిటిజన్ భవన్, సర్కిల్ కార్యాలయం, సొసైటీ కార్మికులు, పాత ఎం.ఐ.జి సొసైటీ కార్యాలయం, మ్యాక్ సొసైటీ కాలనీ, ఎల్.ఐ.జి సొసైటీ కార్యాలయం, శారద మహిళా మండలి, మరియు వార్డు కార్యాలయంలో ఘనంగా జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. అలాగే మహిమా ఆసుపత్రులలో నిర్వహించిన జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొని, అక్కడ ఏర్పాటు చేసిన ఉచిత ఆరోగ్య శిబిరాన్ని వారు పరిశీలించారు. ఇదే ఉత్సాహంతో ఆదర్శ్ రెడ్డి గీత భూపాల్ రెడ్డి ప్రభుత్వ జూనియర్ కళాశాల, మండల కార్యాలయం, కియా వాహనాల ప్రదర్శన శాల (షోరూమ్), రామచంద్రారెడ్డి నగర్ కాలనీ, నెహ్రూ విగ్రహం వద్ద, మ్యాక్ సొసైటీ, ఈ.ఎస్. రోడ్డులో జైపాల్, జాకీర్ ఆధ్వర్యంలో జరిగిన జెండా ఆవిష్కరణ వేడుకల్లో పాలుపంచుకున్నారు. రైల్వే ట్రాక్ ప్రాంతంలో కావలి రాములు ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకలతో పాటు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు మరియు ప్రాథమిక పాఠశాలల్లో జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లోనూ వారు సగర్వంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఎంతో మంది మహనీయుల సాహసోపేత పోరాటం, త్యాగఫలంతోనే మన దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించిందని గుర్తుచేశారు. ఆ అమూల్యమైన స్వాతంత్ర్యాన్ని కాపాడుకోవడం మన దేశ ప్రతి పౌరుడి విధి మరియు బాధ్యత అని వారు పిలుపునిచ్చారు.



## ఘనంగా బొల్లారం నారాయణ పాఠశాలలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**అల్వాల్, ఆగస్టు 15( నినాదం):** బొల్లారంలోని నారాయణ పాఠశాల ఈ కిడ్జ్ విభాగంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల చిన్నారులు భగత్ సింగ్, వివిధ స్వాతంత్ర్య సమరయోధులు భారత సైనిక దుస్తులలో ముస్తాబై ప్రదర్శించిన దేశభక్తి ప్రదర్శనలు, మార్చ్ ఫాస్ట్ . సాంస్కృతిక కార్యక్రమాలు విచ్చేసిన వారందరినీ ఎంతగానో ఆకట్టుకున్నాయి. ముఖ్య అతిథులు ఏ.జీ.ఎం పురుషోత్తం రెడ్డి, ప్రిన్సిపాల్ డా, జాస్మిన్ మాథ్యూస్, వైస్ ప్రిన్సిపాల్ మానస,వారి పర్యవేక్షణలో చిన్నారులకు క్రమశిక్షణతో కూడిన పరేడ్ మార్చ్ ఫాస్ట్ లో అద్భుతమైన శిక్షణ అందించిన పి. ఈ. టి సంపత్,మధు,చిన్నారులను సాంస్కృతిక కార్యక్రమాలలో ఎంతో చక్కగా తీర్చిదిద్ది, ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ఈ కిడ్జ్ ఉపాధ్యాయ బృందానికి ప్రత్యేక ప్రసంశలు,శివాని,శ్రీలత, స్వాతి శిల్పా,గిరిజ, సంజిత, సాయిప్రసన్న. ఈ సందర్భంగా ఏ.జీ.ఎం పురుషోత్తం రెడ్డి మాట్లాడుతూ,బాల్యం నుంచే పిల్లలో దేశభక్తిని, శారీరక దృఢత్వాన్ని



క్రమశిక్షణను పెంపొందించడంలో నారాయణ విద్యాసంస్థలు ఎల్లప్పుడూ ముందుంటాయని కొనియాడారు.

## డాక్టర్ జి. శైలజకు ఉత్తమ వైద్యురాలి అవార్డు

**ఆల్వాల్, ఆగస్ట్ 15 (నినాదం):** విశిష్ట సేవలందించిన అల్వాల్ ప్రభుత్వ ఆయుర్వేద వైద్యురాలు డాక్టర్ జి. శైలజకు ఉత్తమ వైద్యురాలు అవార్డును 15వ ఆగస్టు స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆల్వాల్ ప్రభుత్వ ఆయుర్వేద వైద్యురాలు డాక్టర్ జి. శైలజ కు మేడ్చల్ జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ఉత్తమ వైద్యురాలి అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా పలువురు ఆమెకు అభినందనలు తెలిపారు.



ఆదివారం । తెలంగాణ
16 ఆగస్టు 2026

# నినాదం

తెలంగాణ ప్రాంతీయం — నిఖార్సైన జర్నలిజం

## అయిజకు చెందిన హారికకు అరుదైన గౌరవం

**జిల్లా స్థాయి ఉత్తమ ఫ్యాకల్టీగా ఎంపిక.. కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంసా పత్రం**



**గద్వాల ప్రతినిధి ఆగస్టు 15 (నినాదం)** 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రం గద్వాలలో నిర్వహించిన ప్రత్యేక అవార్డుల ప్రదానోత్సవంలో అయిజకు చెందిన హారిక అరుదైన గౌరవాన్ని అందుకున్నారు. నర్సింగ్ కళాశాలలో ఫ్యాకల్టీగా విధులు నిర్వహిస్తున్న హారికను ఉత్తమ ఫ్యాకల్టీగా ఎంపిక చేసి ప్రశంసా పత్రంతో సత్కరించారు. జోగులాంబ గద్వాల జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ భాష చేతుల మీదుగా హారిక ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. విద్యారంగంలో ఆమె అందిస్తున్న సేవలు, విద్యార్థులకు అందిస్తున్న మార్గదర్శకత్వాన్ని గుర్తించి ఈ ప్రత్యేక గౌరవాన్ని అందజేశారు. హారిక అయిజ చేనేత సహకార సంఘం అధ్యక్షులు డాన్ వీరన్న కుమార్తె కావడం విశేషం. జిల్లా స్థాయిలో ఉత్తమ ఫ్యాకల్టీగా ఎంపికై కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంసా పత్రం అందుకోవడం పట్ల అయిజ చేనేత సహకార సంఘం సభ్యులు, చేనేత కార్మికులు, కుటుంబ సభ్యులు, స్నేహితులు, శ్రేయోభిలాషులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పలువురు హారికను అభినందిస్తూ, విద్యారంగంలో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించి అయిజ ప్రాంతానికి, తల్లిదండ్రులకు మరింత పేరు ప్రతిష్ఠలు తీసుకురావాలని ఆకాంక్షించారు.

## టీఎన్జీవో ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



**నిజామాబాద్ ప్రతినిధి, ఆగస్టు 15 (నినాదం)** : నగరంలోని టిఎన్జీవో జిల్లా కార్యాలయ ఆవరణలో 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని ఎంప్లాయిస్ జేఏసీ జిల్లా చైర్మన్, టిఎన్జీవో జిల్లా అధ్యక్షులు నాశెట్టి సుమన్ కుమార్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం తెలంగాణ గేయాన్ని పాడుతూ జెండా వందనాన్ని నిర్వహించి ఉద్యోగులకు, జిల్లా ప్రజలకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర పోరాటంలో అసువులు బారిన అమర వీరులకు జోహార్లు తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేపడుతున్న సంక్షేమ పథకాలను ప్రజల చెంతకు తీసుకువెళడంలో ఉద్యోగుల పాత్ర అభినందనీయమని కొనియడారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రతి ఉద్యోగి అంకితభావంతో విధులు నిర్వహిస్తూ రాష్ట్ర అభ్యున్నతికి పాటుపడాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీఎన్జీవో జిల్లా కార్యదర్శి నేతికుంట శేఖర్, రాష్ట్ర కార్యదర్శి పోల శ్రీనివాస్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మచ్చుకూరి సతీష్, జిల్లా సహాధ్యక్షులు పెద్దోళ్ల నాగరాజు, కోశాధికారి నిరంజన్ గౌడ్, సలహాదారులు వనమాల సుధాకర్, ఉపాధ్యక్షులు సంజీవయ్య, సునీత, జాఫర్ హుస్సేన్, అర్బన్ యూనిట్ అధ్యక్షులు జాకీర్ హుస్సేన్, వివిధ శాఖల ఉద్యోగులు, మహిళా ఉద్యోగినిలు పాల్గొన్నారు.

## ఎమ్మార్వో అన్వర్ కు ఉత్తమ ప్రశంస అవార్డు.




**చేవెళ్ల ఆగస్టు 15 (నినాదం):** ఉత్తమ సేవలు అందించిన తహశీల్దార్(ఎమ్మార్వో) మహమ్మద్ అన్వర్ కు జిల్లా, మంత్రి శ్రీధర్ బాబు కలెక్టర్, నారాయణరెడ్డి చేతుల మీదుగా ప్రశంసా పత్రం అందజేశారు..80 స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని రంగారెడ్డి జిల్లా షాబాద్ మండలం తహశీల్దార్ మహమ్మద్ అన్వర్ 2025 –26 సంవత్సరానికి ఉత్తమ సేవలు అందించినందుకు, రంగారెడ్డి జిల్లా కార్యాలయంలో నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవం వేడుకల్లో జిల్లా మంత్రి శ్రీధర్ బాబు, కలెక్టర్ నారాయణరెడ్డి శాసనసభ్యులు కాలె యాదయ్య చేతుల మీదుగా ఉత్తమ ప్రశంస పత్రాన్ని, అందజేశారు.. ప్రభుత్వ బాధ్యతలను సమర్థవ్రతంగా నిర్వర్తించడం ఉత్తమ సేవా ప్రశంస పత్రం అందుకున్నారు..ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు ప్రభుత్వ అధికారులు జిల్లా కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు..

ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ ఆధ్వర్యంలో

## 80 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



**కల్వకుర్తి ఆగస్టు15 (నినాదం):** తలకొండపల్లి మండల కేంద్రంలోని ఉప్పల ఆశ్రమ పాఠశాలలో 80 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాల్గొన్న ఉప్పల ఆశ్రమ విద్యాలయం చైర్మన్, ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, రాష్ట్ర మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ ,ఉప్పల అఖిల్ పాల్గొనడం జరిగింది. ఉప్పల బాలికల ఆశ్రమ పాఠశాలడ కళాశాల నందు ఎంతో ఘనంగా స్వతంత్ర దినోత్సవ వేడుకలను నిర్వహించటంతో పాటు బాలికల యొక్క ప్రభాతభేరి మరియు వారి యొక్క నృత్యాలు దేశభక్తిని చాటే విధంగా ఉన్నాయని పలువురు కొనియాడారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఉప్పల అఖిల్ ,పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పరమేశ్వరి పలువురు ప్రజా ప్రతినిధులు, అధికారులు, పెద్దలు పాల్గొనడం జరిగింది.




# స్మార్ట్ రేషన్ కార్డులతో పేదలకు మరింత భరోసా..

## పేదల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట.

**నాగర్‌కర్నూల్, ఆగస్టు 15 (నినాదం)** పేద, బడుగు, బలహీన వర్గాల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి అన్నారు. శనివారం నాగర్‌కర్నూల్‌లో ఎంపీ డాక్టర్ మల్లు రవి, ఎమ్మెల్యేలు డాక్టర్ కూచుకుళ్ల రాజేష్‌రెడ్డి, డాక్టర్ వంశీకృష్ణ, జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్‌లతో కలిసి స్మార్ట్ రేషన్ కార్డులు, సన్నబియ్యం పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు.



రాష్ట్రవ్యాప్తంగా సుమారు 1.05 కోట్ల స్మార్ట్ రేషన్ కార్డులను అర్హులైన కుటుంబాలకు అందిస్తున్నట్లు చిన్నారెడ్డి తెలిపారు. నాగర్‌కర్నూల్ జిల్లాలోని 20 మండలాల్లో 2,77,457 కొత్త స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేస్తున్నట్లు చెప్పారు. స్మార్ట్ రేషన్ కార్డు రేషన్ సరుకులకే పరిమితం కాకుండా వివిధ ప్రభుత్వ సంక్షేమ పథకాలు, విద్య, వైద్య సేవలు పొందేందుకు కీలక ఆధారంగా ఉపయోగపడుతుందని తెలిపారు.

పేదలకు ఆహార భద్రతతో పాటు విద్య, వైద్యం, గృహ వసతి, ఉపాధి అవకాశాలు కల్పించినప్పుడే సమగ్ర అభివృద్ధి సాధ్యమవుతుందని అన్నారు. రైతులను ప్రోత్సహించేందుకు సన్న రకాల వరి సాగుకు ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తూ క్వింటాల్‌కు రూ.500 బోనస్ అందిస్తోందని తెలిపారు. పేదల సొంతింటి కల సాకారం కోసం ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షల వరకు ఆర్థిక సహాయం అందిస్తున్నట్లు పేర్కొన్నారు.

**ఆకలి విలువ తెలిసిన సీఎం రేవంత్‌రెడ్డి: మల్లు రవి**

ఎంపీ డాక్టర్ మల్లు రవి మాట్లాడుతూ ఆకలి విలువ తెలిసిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పేదల ఆహార భద్రతకు అత్యంత ప్రాధాన్యం ఇస్తున్నారని అన్నారు. సన్నబియ్యం పంపిణీ ద్వారా పేద కుటుంబాలు గౌరవంగా మూడు పూటలా భోజనం చేసేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు. ఇందిరమ్మ ఇళ్లు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, మహిళా సంఘాలకు వడ్డీలేని రుణాలు, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, ఫీజు రీయింబర్స్‌మెంట్, రైతు భరోసా వంటి పథకాలను అమలు చేస్తున్నట్లు వివరించారు.



సన్నబియ్యం పంపిణీపై లబ్ధిదారుల అభిప్రాయాలను ఎంపీ అడిగి తెలుసుకున్నారు. వారు సంతోషం వ్యక్తం చేస్తున్నారని, ఈ విషయాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తానని తెలిపారు. రాష్ట్ర అభివృద్ధి కోసం సీఎం 18 గంటలు పనిచేస్తున్నారని, ప్రజలు ఆయనకు అండగా నిలవాలని కోరారు.

**5.99 లక్షల మందికి ఉచిత సన్నబియ్యం: కలెక్టర్**

కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్ మాట్లాడుతూ జిల్లాలో 552 రేషన్ దుకాణాల ద్వారా 5,99,238 మంది రేషన్ కార్డుదారులకు నెలకు ఒక్కొక్కరికి 6 కిలోల చొప్పున ఉచిత సన్నబియ్యం పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ఆగస్టు, సెప్టెంబర్, అక్టోబర్ నెలల మూడు నెలల కోటాకు కలిపి 17,144.358 మెట్రిక్ టన్నుల సన్నబియ్యం పంపిణీ చేస్తున్నట్లు వెల్లడించారు.

జిల్లాలో కొత్త రేషన్ కార్డుల కోసం వచ్చిన 42,647 దరఖాస్తులను పరిశీలించి 40,765 కొత్త రేషన్ కార్డులు మంజూరు చేశామని, ఇప్పటికే ఉన్న కార్డుల్లో 1,07,309 మంది కొత్త కుటుంబ సభ్యులను చేర్చామని తెలిపారు. అర్హులైన ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా అధికారులు కృషి చేస్తున్నారని చెప్పారు.

**చెంచు కుటుంబాలకు ప్రత్యేక దృష్టి: వంశీకృష్ణ**

అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ మాట్లాడుతూ పేదలకు నాణ్యమైన సన్నబియ్యం అందించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. అచ్చంపేట నియోజకవర్గంలోని చెంచు కుటుంబాలకు అంత్యోదయ అన్నయోజన (ఆూూ) కార్డులు మంజూరు చేసి, నెలకు 34 కిలోల బియ్యం అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

చిన్న గ్రామాల్లో ప్రజలు రేషన్ కోసం దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన పరిస్థితి లేకుండా, సుమారు 150 రేషన్ కార్డులు ఉన్న గ్రామాలకు కూడా రేషన్ దుకాణాలు ఏర్పాటు చేసేలా నిబంధనలు పరిశీలించాలని కోరారు. స్టాక్ పాయింట్లలో బియ్యం ఎక్కువకాలం నిల్వ ఉండకుండా, నాణ్యత దెబ్బతినకుండా అధికారులు పర్యవేక్షించాలని సూచించారు.

నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే డాక్టర్ కూచుకుళ్ల రాజేష్‌రెడ్డి మాట్లాడుతూ అర్హులైన ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాల ప్రయోజనాలు పారదర్శకంగా అందేలా అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని అన్నారు.

**11 మందికి కారుణ్య నియామక పత్రాలు**

స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమానికి ముందు 11 మంది కుటుంబ సభ్యులకు కారుణ్య నియామక పత్రాలను ఎంపీ, ఎమ్మెల్యేలు, కలెక్టర్ అందజేశారు. పోలీస్, వైద్య ఆరోగ్య, మిషన్ భగీరథ, రెవెన్యూ, పశుసంవర్ధక, జెడ్పీ, ఎస్సీ అభివృద్ధి శాఖల్లో జూనియర్ అసిస్టెంట్, ఆఫీస్ సబార్డినేట్ తదితర పోస్టులకు నియామక పత్రాలు అందించారు.

జిల్లాలోని 20 మండలాలకు చెందిన లబ్ధిదారులకు కొత్త డిజిటల్ రేషన్ కార్డులను కూడా పంపిణీ చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తీగల సునేంద్ర, మార్కెట్ కమిటీ చైర్మన్లు రమణారావు, రజిత మల్లేష్, అదనపు కలెక్టర్లు బి.చెన్నయ్య, దేవసహాయం, ఆర్డీవోలు, తహసీల్దార్లు, రేషన్ డీలర్లు, అధికారులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# నాటి స్వాతంత్ర్య పోరాట యోధుల స్ఫూర్తి

**సామ్రాజవాదానికి, మనువాదానికి వ్యతిరేకంగా భారత రాజ్యాంగ పరిరక్షణ కోసం పోరాడాలి.**

**సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరావు**

**ఖమ్మం, ఆగస్టు 15(నినాదం ):** నాటి స్వాతంత్ర్య పోరాట యోధుల స్ఫూర్తి, సామ్రాజవాదానికి వ్యతిరేకంగా, మనువాదానికి వ్యతిరేకంగా భారత రాజ్యాంగ పరిరక్షణ కోసం, అన్ని రంగాల్లో, వనరుల్లో సమానత్వం కోసం, భూమి కోసం, ఉపాధి కోసం, మౌలిక వసతుల కోసం ప్రజలందరూ పోరాటాలకు సిద్ధం కావాలని, 80ఏళ్ల స్వాతంత్ర్య దేశంలో ఇంకా అసమానతలు ఎందుకు అని జిల్లా కార్యదర్శి నాగేశ్వరరావు అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని సుందరయ్య భవన్ లో సిపిఎం పార్టీ జిల్లా కారదర్శి వర్గ సభ్యులు యర్రా శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన సభ లో సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరావు స్వాతంత్ర వేడుకల్లో జాతీయ పతాకాన్ని వేగురావేశారు. ఈ సందర్బంగా అయన మాట్లాడుతూ .... 1947 ఆగస్టు 15న మన దేశం బ్రిటిష్ పాలన నుంచి విముక్తి పొందింది. ప్రజాస్వామ్యం, స్వేచ్ఛ, సమానత్వం, సామాజిక న్యాయం వంటి విలువలతో 1950 జనవరి 26న మన దేశం గణతంత్ర దేశంగా అవతరించింది, స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి ప్రజలు అనేక రంగాల్లో అభివృద్ధి సాధించినప్పటికీ – ఆకలి లేని సమాజం, భయం లేని జీవితం, వివక్ష లేని దేశం, అవినీతి లేని వ్యవస్థ వంటి లక్ష్యాలు ఇంకా పూర్తిగా సాధించలేకపోయామని అన్నారు.

కానీ, నేడు 80 ఏళ్ల తర్వాత కూడా మన దేశంలో అసమానతలు, అన్యాయం, దోపిడీ, పేదరికం,



వర్గకులలింగ వివక్షలు ఎందుకు కొనసాగుతున్నాయి అన్నారు ?

**స్వాతంత్ర్యం -- ప్రజలకా?**
**లేక పాలక వర్గాలకా?**

స్వాతంత్ర్యం రాజకీయంగా బ్రిటిష్ పాలన నుంచి విముక్తి కల్పించింది. కానీ ఆర్థిక, సామాజిక రంగాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు పూర్తిగా తొలగిపోలేదు. భూమి, సంపద, వనరులు కొద్దిమంది చేతుల్లో కేంద్రీకృతం కావడం వల్ల సామాజిక అసమానతలు కొనసాగుతున్నాయి. సామాన్యులు మారినా వారి సామాజిక--ఆర్థిక పరిస్థితుల్లో ఆశించినంత మార్పు రాలేదని అన్నారు. 1947 నుండి 2022 వరకు =ూూ, బీజేపీ కార్యాలయాల పైన ఏ ఒక్కసారైనా, జాతీయ పతాకాన్ని వేగు రావేయలేదని గుర్తు చేశారు. స్వాతంత్ర పోరాటంలో =ూూ ఏ ఒక్కరైనా పాల్గొన్నారా, దేశం కోసం ప్రాణాలు అర్పించిన వారిలో =ూూ బీజేపీ వాళ్ళు ఒక్కరైనా ఉన్నారా అని అన్నారు, కానీ ఇప్పుడు స్వాతంత్ర తెచ్చిందే బీజేపీ అని అబద్ధాపు నాటకాలు ఆడుతున్నారని ఘాటుగా విమర్శించారు.. దేశంలో మోడీ పాలనపై ప్రజలలో తిరుగుబాటు మొదలైందని మణిపూర్ ఘటనలు మండి పడుతున్నాయని.. ఢిల్లీలో నీట్ పేపర్ లీక్ కాక్రోచ్ విద్యార్థుల ఆందోళనలు దేశాన్ని అల్లాకొల్లాలం చేశాయన్నారు. కేంద్ర మంత్రి రాజీనామా,ఒక పక్కరైతుల ఆందోళన అన్ని రాష్ట్ర లకు జరుగుతున్నాయని, 12సంరాల పాలనలో ప్రజలకు ఇచ్చిన హామీలు ఇంత వరకు అమలు కాలేదన్నారు. రాబోయే రోజుల్లో మోడీ ప్రభుత్వం పై ప్రజలు తిరుగుబాటు చేస్తారని అన్నారు. ఈ కార్యక్రమం లో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాచర్ల భారతి, వై. విక్రమ్, కళ్యాణం వెంకటేశ్వరావు, మాదినేని రమేష్,బండి పద్మ, మెరుగు సత్యనారాయణ, సీనియర్ నాయకులు బుగ్గ వీటి సరళ, జిల్లా కమిటీ సభ్యులు పి. ఝాన్సీ, నందిపాటి మనోహర్, మీరా, తుమ్మ విష్ణు, దొంగల తిరుపతి రావు, . జబ్బార్,పిన్నింటి రమ్య, జిల్లా నాయకులు ప్రకాష్, దేవేంద్ర, అమరావతి, బివికె శ్రీనివాస్ రావు, అఫ్జల్, సునంద, . శ్రీదేవి, మల్లిక, భాగం అజిత, బూబి, పావని,బండారి యాకయ్య . పుల్లారావు, గుమ్మడి బిక్షం, అధికారులు పాల్గొన్నారు.

## సాలురా మండల కేంద్రంలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



**బోధన్ ప్రతినిధి, ఆగస్టు 15: (నినాదం )**సాలురా మండల కేంద్రంలో స్వాతంత్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ అజ్మత్ నవాజ్, ఎంపీడీవో కార్యాలయంలో ఇన్చార్జి ఎంపీడీవో నరసయ్య, గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ లావణ్య రవి, జెడ్పి హెచ్ఎస్ పాఠశాలలో ఎంఈఓ రాజీ మంజూష, సొసైటీ కార్యాలయంలో సొసైటీ వైస్ చైర్మన్ సందీప్ రెడ్డి, రైతు వేదికలో ఏవో శ్వేత జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బియ్యాన్ సురేష్ పటేల్, పంచాయతీ కార్యదర్శి ప్రవీణ్, సొసైటీ ఇన్చార్జ్ కార్యదర్శి కండెల సంజీవ్ కుమార్, ప్రజా ప్రతినిధులు, గ్రామ పెద్దలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# 80 వ స్వాతంత్ర్య దినోత్సవం వేడుకలు

## జాతీయ జెండా ఆవిష్కరించిన ఎమ్మెల్యే కసిరెడ్డి









**కల్వకుర్తి ఆగస్టు 15 (నినాదం)** కల్వకుర్తి నియోజక వర్గంలోని కల్వకుర్తి, వెల్దండ, మండలల్లో 80 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండలంలోని ప్రభుత్వ కార్యాలయంలో ఏర్పాటు చేసిన జెండా ఆవిష్కరణ కార్యక్రమనికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి పాల్గొని జెండా ఆవిష్కరణ చేయడం జరిగింది. అనంతరం ఐక్యత ఫౌండేషన్ కార్యాలయంలో ఘనంగా 80 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించడం జరిగింది. కల్వకుర్తి మండలం మార్చాల గ్రామ పంచాయతీ కార్యాలయంలో గ్రామ ప్రజలతో కలిసి జెండా ఆవిష్కరణ చేసిన సర్పంచ్ తలసాని కృష్ణారెడ్డి, అనంతరం కాంగ్రెస్ పార్టీ నాయకులు వెంకట చెల్మ రెడ్డి ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గత సంవత్సరం 10 వ తరగతి పరీక్ష లో ఉత్తమ మార్కులతో ఉత్తీర్ణత సాధించి ×××ం లో సీటు పొందిన విద్యార్థులను సన్మానించి వారికి నగదు ప్రోత్సాహం అందజేశారు. అనంతరం గ్రామంలో 80వ స్వాతంత్ర దినోత్సవం సందర్బంగా ప్రగతి యువజన సంఘం ఆధ్వర్యంలో మహాత్మ గాంధీ కి పూల మాల వేసిన యువజన సంఘం మాజీ అధ్యక్షులు అవ గణేష్, యువజన సంఘం సభ్యులు,అనంతరం బిసి కమ్యూనిటీ హాల్ దగ్గర జాతీయ జెండా ఎగరవేసిన బీసీ సంఘం నాయకులు తలకొండపల్లి మండలం లోని పడకల్ గ్రామంలో సర్పంచ్ దోకూరి సునీత ప్రభాకర్ రెడ్డి గ్రామ పంచాయతీ కార్యాలయంలో జాతీయ జెండా ఎగరవేసి గ్రామ ప్రజలకు 80 వ స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొని జెండా ఆవిష్కరించిన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కాసు శ్రీనివాస్ రెడ్డి, మాజీ మండల అధ్యక్షుడు దోకూరి ప్రభాకర్ రెడ్డి, ఈ సందర్బంగా దేశభక్తి, జాతీయ స్ఫూర్తి, స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ కల్వకుర్తి నియోజకవర్గంలోని అన్ని మండలాలు, గ్రామాల్లో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా

# జిల్లా వ్యాప్తంగా ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**గద్వాల ప్రతినిధి ఆగస్టు 15 (నినాదం):** జోగులాంబ గద్వాల జిల్లావ్యాప్తంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. జిల్లా కేంద్రంతో పాటు అన్ని మండలాలు, గ్రామాల్లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఉత్సాహంగా జరిగాయి. ప్రభుత్వ కార్యాలయాలు, ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, కళాశాలలు, వివిధ రాజకీయ పార్టీల కార్యాలయాలపై జాతీయ జెండాలు రెపరెపలాడాయి. అధికారులు, ప్రజాప్రతినిధులు, విద్యార్థులు, ఉపాధ్యాయులు, ప్రజలు జాతీయ జెండాకు గౌరవ వందనం సమర్పించారు. ఈ సందర్భంగా స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ వారికి ఘన నివాళులు అర్పించారు. దేశానికి స్వాతంత్ర్యం సాధించేందుకు ఎంతోమంది మహనీయులు తమ ప్రాణాలను త్యాగం చేశారని వక్తలు వివరించారు. వారి పోరాటం, త్యాగాల ఫలితంగానే నేడు మనం స్వేచ్ఛా వాయువులు పీలుస్తున్నామని పేర్కొన్నారు. ప్రత్యేకంగా అయిజ మున్సిపాలిటీ కేంద్రంలో మసీదులపై జాతీయ జెండాలను ఎగురవేయడం విశేషంగా నిలిచింది. మత సామరస్యానికి, జాతీయ సమైక్యతకు ఈ కార్యక్రమం చక్కటి సందేశాన్ని అందించింది. అయిజ పట్టణంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. పాఠశాలలు, కళాశాలల విద్యార్థులు దేశభక్తి నినాదాలతో ర్యాలీలు నిర్వహించారు. "భారత్ మాతాకీ జై", "వందే మాతరం" అంటూ విద్యార్థులు నినాదాలు చేస్తూ పట్టణ వీధుల్లో సందడి చేశారు. మహాత్మా గాంధీ, భగత్‌సింగ్, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ తదితర మహనీయుల పేర్లను స్మరించుకుంటూ నినాదాలు చేశారు. స్వాతంత్ర్య సమరయోధుల



ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని విద్యార్థులు, యువతకు వక్తలు పిలుపునిచ్చారు. దేశ ఐక్యత, సమగ్రత, సోదరభావాన్ని కాపాడుకోవడం ప్రతి పౌరుడి బాధ్యత అని సూచించారు. విద్యార్థులు దేశభక్తి గీతాలు, సాంస్కృతిక కార్యక్రమాలతో ఆకట్టుకున్నారు. కొన్ని ప్రాంతాల్లో చిన్నారులు స్వాతంత్ర్య సమరయోధుల వేషధారణలో పాల్గొని అలరించారు. ప్రభుత్వ కార్యాలయాల్లో అధికారులు జాతీయ జెండాను ఆవిష్కరించి స్వాతంత్ర్య దినోత్సవ ప్రాధాన్యతను వివరించారు. గ్రామీణ ప్రాంతాల్లోనూ ప్రజలు స్వచ్ఛందంగా వేడుకల్లో పాల్గొని జాతీయ పండుగను ఘనంగా జరుపుకున్నారు. స్వాతంత్ర్యంతో పాటు రాజ్యాంగ విలువలను



కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని వక్తలు పేర్కొన్నారు. దేశాభివృద్ధిలో యువత, విద్యార్థులు కీలక పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు. కుల, మత, ప్రాంత భేదాలకు అతీతంగా అందరూ ఐక్యంగా ముందుకు సాగాలని ఆకాంక్షించారు. జోగులాంబ గద్వాల జిల్లాలోని అన్ని ప్రాంతాల్లోనూ జాతీయ జెండా రెపరెపలాడుతూ దేశభక్తి వాతావరణం నెలకొంది. 80వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా నిర్వహించిన కార్యక్రమాలతో జిల్లా అంతటా పండుగ వాతావరణం కనిపించింది. మహనీయుల త్యాగాలను స్ఫూర్తిగా తీసుకుని దేశ ప్రగతికి ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని వక్తలు పిలుపునిచ్చారు.

ఆదివారం । తెలంగాణ
16 ఆగస్టు 2026
నినాదం
తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం

## కొత్తకొండలో వైభవంగా వీరభద్ర స్వామి మాలధారణ

మాల ధరించిన మంత్రి పొన్నం ప్రభాకర్.. ధ్యాన మందిరం ప్రారంభం





**భీమదేవరపల్లి ఆగస్టు 15 (నినా దం):** శ్రావణమాసాన్ని పురస్కరిం చుకుని భీమదేవరపల్లి మండలం కొత్తకొండ శ్రీ వీరభద్రస్వామి దేవస్థానంలో శనివారం వీరభద్ర స్వామి మాల నక్షత్ర దీక్ష కార్యక్రమం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆధ్వర్యంలో ముఖ్య అర్చకులు మొగిలిపాలెం రాంబాబు నేతృత్వంలో స్వాములకు మాలధారణ చేశారు. రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ స్వయంగా వీరభద్ర స్వామి మాల ధరించి దీక్షను ప్రారంభించారు. అనంతరం నూతనంగా ఏర్పాటు చేసిన ధ్యాన మందిరాన్ని ప్రారంభించారు. పలువురు భక్తులు సైతం మాలలు ధరించి నక్షత్ర దీక్షలో పాల్గొన్నారు. దీక్ష స్వాముల కోసం మంత్రి పొన్నం ప్రభాకర్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. మధ్యాహ్నం స్వాములకు భిక్ష, సాయంత్రం అల్పాహారం అందించడంతో పాటు నక్షత్ర దీక్ష సందర్భంగా మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, ప్రముఖులు, గ్రామ ప్రజలు, పాలకవర్గ సభ్యులు, భక్తులు, అర్చకులు, దేవస్థాన సిబ్బంది పాల్గొన్నారు. కార్యక్రమాన్ని దేవస్థానం కార్యనిర్వాహణాధికారి పి. కిషన్‌రావు పర్యవేక్షించారు.

ఆకట్టుకున్న చిన్నారుల

## సాంస్కృతిక కార్యక్రమాలు




**బోధన్ ప్రతినిధి, ఆగస్టు15:(నినాదం ):** బోధన్ పట్టణంలోని సాయిబాబా కమాన్ వద్ద గల రెయిన్ బో పాఠశాలలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా బోధన్ మున్సిపల్ చైర్ పర్సన్ తూము పద్మశరత్ రెడ్డి పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించారు. దేశభక్తిని చాటేలా పాఠశాలలో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాల్లో చిన్నారులు పాల్గొన్నారు. స్వాతంత్ర్య సమరయోధుల వేషధారణలో చిన్నారులు ఎంతో ఆకట్టుకున్నారు. అనంతరం చిన్నారులకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమం లో కౌన్సిలర్ శరత్ రెడ్డి, పాఠశాల కరస్పాండెంట్ బండారిముత్తయ్య, డైరెక్టర్ రమాకాంత్, ప్రిన్సిపల్ రాజ్యలక్ష్మి, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

## అమీన్పూర్లో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

ముఖ్యఅతిథిగా అమీన్పూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి.



**అమీన్పూర్, ఆగస్ట్ 15,(నినాదం ):** 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని.. అమీన్పూర్ మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన జెండా ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై జాతీయ జెండాను అమీన్పూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగా రెడ్డి ఎగురవేశారు. అనంతరం అమీన్పూర్ డివిజన్ పరిధిలోని వివిధ పాఠశాలలు, కాలనీలలో ఏర్పాటు చేసిన జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమాలకు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎందరో మహనీయుల త్యాగఫలమే నేటి స్వాతంత్ర దినోత్సవమని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ దేవానంద్, మాజీ వైస్ చైర్మన్ నరసింహ గౌడ్. మాజీ కౌన్సిలర్స్, సీనియర్ నాయకులు,యువ నాయకులు తుమ్మల రుశ్వంత్ రెడ్డి ,కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

రేవల్లి మండల అధికారులకు

## స్వాతంత్ర్య దినోత్సవ పురస్కారాలు

సేవలకు గుర్తింపుగా ఆలి కీర్తన, బి. నరసింహారెడ్డికి అవార్డులు

జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే మేఘారెడ్డి, చీఫ్ విప్ పట్నం మహేందర్‌రెడ్డి చేతుల మీదుగా పురస్కారాలు




**రేవల్లి, ఆగస్టు 15 (నినాదం):** 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగారేవల్లి మండలానికి చెందిన ఇద్దరు అధికారులకు విశిష్ట సేవలకు గుర్తింపుగాపురస్కారాలు లభించాయి. మండల అభివృద్ధి అధికారిణి (ఎంపీడీవో) ఆలి కీర్తనకుమెరిటోరియస్ సర్వీస్ అవార్డు, మండల పంచాయతీ అధికారి బి. నరసింహారెడ్డికిఉత్తమ మండల పంచాయతీ అధికారిగా పురస్కారం అందజేశారు. రేవల్లి మండలంతో పాటువనపర్తి జిల్లాలో ఆలి కీర్తన అందిస్తున్న సేవలు, అభివృద్ధి కార్యక్రమాలఅమలులో చూపుతున్న చొరవను గుర్తిస్తూ మెరిటోరియస్ సర్వీస్ అవార్డుకు ఎంపికచేశారు. అదే విధంగా మండలంలో పంచాయతీ పరిపాలన, గ్రామాల అభివృద్ధి,ప్రభుత్వ కార్యక్రమాల అమలులో బి. నరసింహారెడ్డి అందిస్తున్న సేవలనుగుర్తించి ఉత్తమ మండల పంచాయతీ అధికారిగా పురస్కారం ప్రదానం చేశారు. జిల్లాకలెక్టర్, స్థానిక శాసనసభ్యుడు తూడి మేఘారెడ్డి, ప్రభుత్వ చీఫ్ విప్,ఎమ్మెల్సీ పట్నం మహేందర్‌రెడ్డి చేతుల మీదుగా ఆలి కీర్తన, బి. నరసింహారెడ్డి అవార్డులను అందుకున్నారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగాతమ సేవలకు గుర్తింపుగా పురస్కారాలు లభించడంతో అధికారులు సంతోషం వ్యక్తంచేశారు. ఈ సందర్భంగా రేవల్లి మండల అధికారులు, ప్రజాప్రతినిధులు, సిబ్బందివారిని అభినందించారు.

# జోగులాంబ గద్వాల సమగ్ర అభివృద్ధికి కృషి

గూడెందొడ్డి రిజర్వాయర్ సామర్థ్యం15 టీఎంసీలకు పెంపు.. క్యాబినెట్ ఆమోదం

అభివృద్ధి, సంక్షేమమే రెండు కళ్లుగా సుపరిపాలన

తెలంగాణ రైజింగ్-2047 లక్ష్యంతో ముందుకు





**గద్వాల బ్యూరో, ఆగస్టు 15 (నినాదం):** అభివృద్ధి, సంక్షేమమే ప్రధానంగా సుపరిపాలన అందిస్తూ జోగులాంబ గద్వాల జిల్లా సమగ్ర అభివృద్ధికి కృషి చేస్తున్నామని న్యూఢిల్లీలో తెలంగాణ ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి, ప్రభుత్వ సలహాదారు (క్రీడా వ్యవహారాలు) ఏపీ జితేందర్‌రెడ్డి అన్నారు. 80వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా గద్వాల పరేడ్ గ్రౌండ్‌లో జరిగిన వేడుకల్లో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్, ఎస్పీ శ్రీనివాసరావు, ఎమ్మెల్యేలు బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి, విజయుడు తదితరులతో కలిసి పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా జిల్లాలో పరిశుభ్రత, ఆరోగ్యం, రహదారి భద్రత, సంక్షేమం, పిల్లల భద్రత, నో-డ్రగ్స్ ప్రచారం, రైతు సంక్షేమం, విద్య, ఉపాధి, యువత, క్రీడలు, మహిళా శిశు సంక్షేమం, పర్యావరణంపై కార్యక్రమాలు నిర్వహించి ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరించామని తెలిపారు.

### ఆరు గ్యారంటీల అమలు

జిల్లాలో ఇప్పటివరకు 3.21 కోట్ల మంది మహిళలు ఆర్టీసీ ఉచిత ప్రయాణాన్ని వినియోగించుకోగా రూ. 123.78 కోట్ల ప్రయోజనం కలిగిందన్నారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ కింద రూ. 10 లక్షల వరకు వైద్య పరిమితితో 16,686 మందికి రూ. 47.97 కోట్ల వైద్య సేవలు అందించామని చెప్పారు. రైతు రుణమాఫీ కింద 58,113 మంది రైతులకు రూ. 513.99 కోట్లు మాఫీ చేశామని, రైతుభరోసా కింద 2026-27 వానాకాలంలో 1,72,417 మంది రైతులకు రూ. 263 కోట్లు జమ చేశామని తెలిపారు. యాసంగిలో 75 కొనుగోలు కేంద్రాల ద్వారా 7,091 మంది రైతుల నుంచి 50,725 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసి రూ. 121.18 కోట్లు చెల్లించామన్నారు. వ్యవసాయ శాఖ పనితీరులో జిల్లా రాష్ట్రంలో ఐదో స్థానంలో నిలిచిందన్నారు.

### సంక్షేమానికి ప్రాధాన్యం

జిల్లాలో 1,90,671 రేషన్ కార్డుల పరిధిలో 6,76,293 మందికి మూడు నెలలకు 12,721 మెట్రిక్ టన్నుల ఉచిత సన్నబియ్యం పంపిణీ చేశామని, ఆగస్టు 15 నుంచి కొత్త స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ చేపడుతున్నామని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల పథకంలో 6,795 ఇళ్లు మంజూరు కాగా 649 పూర్తయ్యాయని, 388 ఇళ్లలో గృహప్రవేశాలు జరిగాయని చెప్పారు. 5,420 ఇళ్లు వివిధ దశల్లో నిర్మాణంలో ఉన్నాయన్నారు. రూ. 500కే వంటగ్యాస్ పథకం ద్వారా 95,752 మందికి రూ. 19.37 కోట్ల సబ్సిడీ, గృహజ్యోతి ద్వారా 88,190 కుటుంబాలకు రూ. 57.09 కోట్ల విద్యుత్ సబ్సిడీ అందించామని తెలిపారు. చేయూత పెన్షన్ కింద 66,548 మందికి నెలకు రూ. 16.23 కోట్ల పెన్షన్లు అందుతున్నాయని, కొత్త పెన్షన్ల దరఖాస్తులను ఆగస్టు 31 వరకు స్వీకరిస్తున్నామని చెప్పారు. జిల్లాలో 7,971 స్వయం సహాయక సంఘాల్లో 85,097 మంది మహిళలు సభ్యులుగా ఉన్నారని, 593 సంఘాలకు రూ. 66.03 కోట్ల రుణాలు మంజూరయ్యాయని తెలిపారు. జాతీయ కుటుంబ ప్రయోజన పథకంలో జిల్లా రాష్ట్రంలో మొదటి స్థానంలో ఉందన్నారు.

### భారీ అభివృద్ధి పనులు

నెట్టెంపాడు ఎత్తిపోతల పథకంలోని గూడెందొడ్డి రిజర్వాయర్ సామర్థ్యాన్ని 1.19 టీఎంసీల నుంచి 15 టీఎంసీలకు పెంచేందుకు ఆగస్టు 14న జరిగిన క్యాబినెట్ సమావేశంలో ఆమోదం లభించిందన్నారు. గట్టు ఎత్తిపోతల ప్రాజెక్టు సామర్థ్యాన్ని 1.3 నుంచి 3 టీఎంసీలకు పెంచుతూ రూ. 1,781 కోట్లతో రీ-డిజైన్ చేయాలని నిర్ణయించినట్లు తెలిపారు. మల్లమ్మకుంట రిజర్వాయర్ పనులను వేగవంతం చేస్తున్నామన్నారు. జిల్లాలో రూ. 376.25 కోట్లతో నిర్మించిన విద్యుత్ సబ్‌స్టేషన్లను ప్రారంభించామని, ఎర్రవల్లి వద్ద రూ155 కోట్లు, రాయపురం వద్ద రూ. 48 కోట్లతో కొత్త సబ్‌స్టేషన్లకు శంకుస్థాపన చేశామని తెలిపారు. హామ్ రోడ్ల నిర్మాణానికి రూ. 339.39 కోట్లు, గద్వాల మెడికల్ కళాశాల అకాడమిక్ బ్లాక్, వసతిగృహాలకు రూ. 128 కోట్లు, నర్సింగ్ కళాశాలకు రూ. 34.20 కోట్లు, క్రిటికల్ కేర్ యూనిట్‌కు రూ. 23.75 కోట్లు మంజూరయ్యాయని వివరించారు. గద్వాలలో ఆర్డీవో కార్యాలయం, రెండు నియోజకవర్గాల్లో సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలు, కేటీ దొడ్డి, ఉండవెల్లి, రాజోలి మండలాల్లో తహసీల్దార్ కార్యాలయాల నిర్మాణానికి నిధులు మంజూరయ్యాయని చెప్పారు.

### విద్య, ప్రజా సమస్యల పరిష్కారంపై దృష్టి

ఓటర్ల ఎనుమరేషన్ డిజిటలైజేషన్ 87.31 శాతం పూర్తై ఉమ్మడి జిల్లాలో జోగులాంబ గద్వాల మొదటి స్థానంలో ఉందన్నారు. ప్రభుత్వ విద్యాసంస్థలను బలోపేతం చేయడంతో పాటు 120 మంది విద్యా వాలంటీర్లను నియమించామని తెలిపారు. జిల్లాకు యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాలతో పాటు రెండు నియోజకవర్గాల్లో తెలంగాణ పబ్లిక్ స్కూళ్లు మంజూరయ్యాయని చెప్పారు. ప్రజావాణి కార్యక్రమాన్ని జిల్లా, రెవెన్యూ డివిజన్ స్థాయిలతో పాటు మండల స్థాయిలోనూ నిర్వహించి ప్రజల నుంచి అర్జీలు స్వీకరిస్తున్నామని తెలిపారు. సంక్షేమం, అభివృద్ధిని రెండు కళ్లుగా భావిస్తూ తెలంగాణ రైజింగ్--2047 లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు. అనంతరం విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఉత్తమ సేవలు అందించిన అధికారులు, ప్రజాప్రతినిధులకు ప్రశంసాపత్రాలు అందజేశారు. 617 మహిళా స్వయం సహాయక సంఘాలకు సంబంధించిన రూ. 69 కోట్ల విలువైన చెక్కులను అందించారు. వివిధ శాఖలు ఏర్పాటు చేసిన సంక్షేమ, అభివృద్ధి స్టాళ్లను అతిథులు పరిశీలించారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, నాయకులు, విద్యార్థులు, ప్రజలు పాల్గొన్నారు.

# రేవల్లి, ఏదులలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

రెపరెపలాడిన మువ్వన్నెల జెండా... ఆకట్టుకున్న విద్యార్థుల ఆటపాటలు, విన్యాసాలు

జాతీయ నాయకుల వేషధారణలతో అలరించిన చిన్నారులు





**రేవల్లి/ఏదుల ఆగస్టు 15 (నినాదం) :** రేవల్లి, ఏదుల మండలాల్లోని వివిధ ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాలు, విద్యాసంస్థల్లో శుక్రవారం 80వస్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆయా కార్యాలయాల్లోజాతీయ జెండాను ఆవిష్కరించి దేశభక్తి చాటుకున్నారు. విద్యార్థుల ఆటపాటలు, సాంస్కృతిక కార్యక్రమాలు, విన్యాసాలు పలువురిని ఆకట్టుకున్నాయి. విద్యార్థులు వీధుల గుండా జాతీయ జెండాలతో ర్యాలీలు నిర్వహిస్తూ జాతీయ నాయకుల పేర్లతో నినాదాలు చేశారు. పలువురు చిన్నారులు తదితర జాతీయ నాయకుల వేషధారణలతో ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. స్వాతంత్ర్యసమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ ఉపాధ్యాయులు, విద్యార్థులు, ప్రజాప్రతినిధులు స్వాతంత్ర్య దినోత్సవ ప్రాధాన్యత, దేశభక్తి, బాధ్యతలపైప్రసంగించారు. ఈ సందర్భంగా "స్వాతంత్ర్యం ఎందరో మహనీయుల త్యాగాల ఫలితం.. వారి ఆశయాలనునెరవేర్చడమే మన బాధ్యత" అని వక్తలు పేర్కొన్నారు. దేశ అభివృద్ధిలో యువత,విద్యార్థులు కీలక పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమాల్లో మండల స్థాయి అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, రాజకీయ నాయకులు,గ్రామస్తులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని జాతీయ స్ఫూర్తిని చాటారు.

## శానాయిపల్లి, కొత్త బండరాయిపాకుల ఫీడర్లలో నేడు విద్యుత్ అంతరాయం



**రేవల్లి ఆగస్టు 15 (నినాదం) :** మూడు దశల విద్యుత్ సరఫరాను 24 గంటలుఅందించేందుకు చేపడుతున్న పనుల్లో భాగంగా శానాయిపల్లి, కొత్త బండరాయిపాకుల మెగా ఫీడర్ల పరిధిలో నేడు ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకువిద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని విద్యుత్ శాఖ ఇంచార్జ్ ఏఈ కె. సురేష్ చారి తెలిపారు. ప్రజలు, రైతులు ఈ విషయాన్ని గమనించి విద్యుత్ శాఖసిబ్బందికి సహకరించాలని కోరారు.

# తల్పునూర్‌లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

ముఖ్య అతిథులుగా హాజరు ప్రముఖ పూర్వ విద్యార్థులు



**రేవల్లి, ఆగస్టు 15 (నినాదం):** రేవల్లి మండలంలోని తల్పునూర్ జిల్లా పరిషత్ఉన్నత పాఠశాలలో 80వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. పాఠశాలప్రధానోపాధ్యాయురాలు అలివేలు జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా 2025 26సంవత్సరానికి గాను ఎస్ఎస్సి ఫలితాలలో మొదటి మూడు ర్యాంకులు సాధించినవిద్యార్థిని, విద్యార్థులకు గ్రామానికి చెందిన రేవల్లి మండల విలేఖరి టి. శేఖర్ విద్యార్థులకు నగదు బహుమతులు అందజేశారు. మొదటి బహుమతిఎం. భరత్ కుమార్ 5000/-, రెండవ బహుమతి కే. పావని 3000/-, మూడవ బహుమతిచందన 2000/- విద్యార్థులకు అందజేశారు. ఈ కార్యక్రమానికి గ్రామానికి చెందిన ప్రముఖ పూర్వ విద్యార్థులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. 1). డా. జి. ఇంద్రా రెడ్డి ఉస్మానియా మెడికల్ కాలేజీ పూర్వ విద్యార్థి, యుకెలో పీజీపూర్తి చేసిన వైద్య నిపుణులు, 2). మహేశ్వర్ సింగ్ ఐఐటీ ఢిల్లీ పూర్వవిద్యార్థి, క్వాల్కమ్ సంస్థలో సీనియర్ డైరెక్టర్, 3). లక్ష్మణ్ - ఐఐటీకాన్పూర్ పూర్వ విద్యార్థి, మైక్రోసాఫ్ట్ సంస్థలో సీనియర్ డైరెక్టర్లు 80వ స్వాతంత్ర్య వేడుకలకు హాజరయ్యారు. అతిథులు అంబేద్కర్, మహాత్మా గాంధీచిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా అతిథులుమాట్లాడుతూ, మేము చదివిన ఈ ఊరి బడి నుంచే మా ప్రయాణం మొదలైంది. స్వాతంత్ర్యం మనకు కల్పించిన అవకాశాలను సద్వినియోగం చేసుకొని ఉన్నతస్థాయికి ఎదగాలి. గ్రామ అభివృద్ధికి, విద్యార్థుల ఉన్నతికి మా సహకారంఎప్పుడూ ఉంటుందని హామీ ఇచ్చారు. డాక్టర్ అంబేద్కర్ ఆశయ సాధనకు, రాజ్యాంగవిలువల పరిరక్షణకు యువత ముందుండాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన జి. డిఆర్డిఓ మాజీ ఐఇఎస్ జి. నవీన్ రెడ్డిప్రభుత్వ పాఠశాల మండల టాపర్లకు నగదు ప్రోత్సాహకం అందజేశారు. మొదటి బహుమతిఎం. భరత్ 2500/-, రెండవ బహుమతి కే పావని 2000/-, రాష్ట్రస్థాయి కబడ్డీ,ఖో ఖో క్రీడల్లో ప్రతిభ కనబరిచిన తాజా పూర్వ విద్యార్థిని కే. పావనికి2500/- , నగదు ప్రోత్సాహకం అందజేశారు. అదేవిధంగా పాఠశాలలో ఉత్తమ ప్రతిభకనబరుస్తున్న విద్యార్థిని, విద్యార్థులు ఏ. లావణ్య 2000/- కె. హర్షవర్షిత్ లకు 2000/- ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలోగ్రామ సర్పంచ్ జి. పావని, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ ఎస్డి. ఆలియా,డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ యువజన సంఘం జి. కురుమయ్య , చైతన్య యువజన సంఘంఅధ్యక్షులు టి. భాస్కర్, మాదిగ జాగృతి సంఘం అధ్యక్షులు కల్మూరి కిరణ్,మాజీ సర్పంచ్ జి. నరేందర్ రెడ్డి, ఉత్తమ్ రెడ్డి, మత్స్య పారిశ్రామికసంఘం అధ్యక్షులు టీ. కాశన్న, గ్రామ పెద్దలు, ఉపాధ్యాయ బృందం,విద్యార్థులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

మూడు నెలలు గడిచినా

## అందని పాఠశాల దుస్తులు!

ఉచిత యూనిఫామ్‌ల కోసం విద్యార్థుల ఎదురుచూపులు



**బిజినపల్లి ఆగస్టు 15 నినాదం):** ప్రభుత్వ పాఠశాలలు ప్రారం భమై మూడు నెలలు దాటుతున్నా విద్యార్థులకు అందాల్సిన ఉచిత పాఠశాల దుస్తులు నేటికీ పంపిణీ కాకపోవడంతో విద్యార్థులు, తల్లిదండ్రులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. విద్యా సంవత్సరం ప్రారంభంలోనే అందాల్సిన దుస్తులు ఇంతకాలమైనా అందకపోవడంపై విద్యార్థుల తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పేద విద్యార్థులకు విద్యాభ్యాసంలో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రభుత్వం ఉచితంగా పాఠ్యపుస్తకాలు, పాఠశాల దుస్తులు అందిస్తోంది. అయితే దుస్తుల పంపిణీలో తీవ్ర జాప్యం జరగడంతో విద్యార్థులు పాత దుస్తులతోనే పాఠశాలలకు హాజరవుతున్న పరిస్థితి నెలకొంది. మరికొందరు సాధారణ రంగుల దుస్తులతో పాఠశాలలకు రావాల్సి వస్తోందని తల్లిదండ్రులు పేర్కొంటున్నారు. విద్యా సంవత్సరం ప్రారంభంలోనే అందాల్సిన దుస్తులు మూడు నెలలు గడిచినా అందకపోవడంపై విద్యాశాఖ అధికారులు వెంటనే స్పందించి పంపిణీ ప్రక్రియను పూర్తి చేయాలని తల్లిదండ్రులు కోరుతున్నారు. ఇదిలా ఉండగా, పాఠశాల దుస్తుల నిల్వ సంబంధిత కేంద్రాలకు చేరిందని అధికారులు తెలిపారు. వచ్చే సోమవారం నుంచి మండలంలోని ప్రభుత్వ పాఠశాలలకు దుస్తులను తరలించి విద్యార్థులకు పంపిణీ చేయనున్నట్లు వెల్లడించారు.

# గురుకుల ఉత్తమ ప్రిన్సిపాల్‌గా సుమతికి అవార్డు

విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి విశిష్ట సేవలకు గుర్తింపు



**బిజినపల్లి ఆగస్టు 15 నినాదం):** నాగర్‌కర్నూల్ జిల్లా బిజినపల్లి సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ సుమతికి విద్యా రంగంలో అందిస్తున్న విశిష్ట సేవలకు గుర్తింపుగా "ఉత్తమ ప్రిన్సిపాల్" అవార్డు లభించింది. జిల్లా కలెక్టర్, ఎంపీ మల్లు రవి, చిన్నారెడ్డి ఎమ్మెల్యే వంశీకృష్ణ చేతుల మీదుగా ఆమె ఈ పురస్కారాన్ని అందుకున్నారు. విద్యార్థుల విద్యాభివృద్ధి, క్రమశిక్షణ, వ్యక్తిత్వ వికాసంతో పాటు క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలు, పాఠశాల సమగ్ర అభివృద్ధికి సుమతి చేస్తున్న కృషిని గుర్తించి ఈ అవార్డును ప్రదానం చేశారు. ఆమె సమర్థవంతమైన నాయకత్వం, అంకితభావం, నిరంతర పర్యవేక్షణతో బిజినపల్లి గురుకుల పాఠశాల విద్యా, ఇతర రంగాల్లో ప్రగతి సాధిస్తోందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు, తల్లిదండ్రులు, పాఠశాల శ్రేయోభిలాషులు సుమతికి హృదయపూర్వక అభినందనలు తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పురస్కారాలు అందుకుని, మరింత మందికి స్ఫూర్తిగా నిలవాలని ఆకాంక్షించారు.

# లట్టుపల్లి విద్యార్థులకు ప్రేమ్ నాయక్ ప్రోత్సాహకం

ఎస్సెస్సీ ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు రూ.10 వేల నగదు ప్రోత్సాహకం



**బిజినపల్లి ఆగస్టు 15 (నినాదం):** స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని నాగర్‌కర్నూల్ నియోజకవర్గానికి చెందిన కేతావత్ ప్రేమ్ (రాజు) నాయక్ తన సొంత గ్రామమైన లట్టుపల్లిలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను అభినందించి, నగదు ప్రోత్సాహకాన్ని అందజేశారు. 2025--26 విద్యా సంవత్సరంలో ఎస్సెస్సీ ఫలితాల్లో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు తనవంతు ప్రోత్సాహంగా ఆర్థిక సహాయాన్ని అందించారు. విద్యార్థులు మరింత పట్టుదలతో చదివి ఉన్నత ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు. అదేవిధంగా వచ్చే విద్యా సంవత్సరంలో ఎస్సెస్సీలో అత్యధిక మార్కులు సాధించే విద్యార్థులతో పాటు ట్రిబుల్ఐటీలో సీటు సాధించిన విద్యార్థులకు రూ. 10 వేల చొప్పున ఆర్థిక సహాయం అందిస్తానని ప్రేమ్ నాయక్ హామీ ఇచ్చారు. విద్యార్థులు తమ లక్ష్యాలను నిర్దేశించుకుని కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆయన సూచించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు తిరుపతయ్య, ఉపాధ్యాయ బృందం, లట్టుపల్లి గ్రామ సర్పంచ్ శివలీల చంద్రగౌడ్, వార్డు సభ్యులు, గ్రామ ప్రముఖులు శ్రీనివాస్‌రెడ్డి, సిద్ధయ్య, తిరుపతిరెడ్డి, సుధాకర్‌రెడ్డి, చంద్రగౌడ్, పంతుల బాపూజీ, గౌసియా బేగం, రాజేందర్‌గౌడ్, ప్రవీణ్‌రెడ్డి, నవీన్‌రెడ్డి, శేఖర్‌గౌడ్, గుడ్ల మహేష్, పంతుల జియాజీ తదితరులు పాల్గొన్నారు.

## జెండా ఆవిష్కరణ జరిపిన పాపన్న గారి మాసాయిపేట మండలం అధ్యక్షురాలు ఓబి శ్రావణి



**వెల్దుర్తి, ఆగస్టు 15 (నినాదం):**
మాసాయిపేట మండలం కేంద్రంలో మహిళ సమాఖ్య భవనం దగ్గర మహిళా సంఘం ఓబి అధ్యక్షురాలు పాపన్న గారి శ్రావణి ఆధ్వర్యంలో స్వాతంత్ర దినోత్సవం 80 సంవత్సరాలు జండా ఆవిష్కరణ చేతుల మీదుగా జరిపారు కార్యక్రమంలో గ్రామ మహిళలు భారీ ఎత్తున పాల్గొన్నారు

## స్వతంత్ర దినోత్సవం రోజున అనుమానాస్పద మృతి?

### -రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి
### -మసాయిపేట జాతీయ రహదారిపై ఘటన



**వెల్దుర్తి, ఆగస్టు 15 (నినాదం):**
మాసాయిపేట మండలం 44వ జాతీయ రహదారిపై బంగారమ్మ దేవాలయ సమీపంలోని గుర్తు తెలి యని వాహనం తెల్లవారుజామున ఢీకొని ఓ మహిళ మృతి చెందింది సంఘటన విషయం తెలుసుకొని మండల పరిధిలోనినడిమి తండా, గ్రామపంచాయతీ పరిధిలోని ఓ తండాకుచెందిన మాలోత్ మనీ(40) కూరగాయలు తీసుకొని వెళుతుండగా గుర్తుతెలియని వాహనం ఢీ కొనడంతో అక్కడికక్కడే మృతి చెందారు.దీంతో పోలీసులకు సమాచారం ఇవ్వడంతో సంఘటన స్థలానికి చేరు కున్న పోలీసులు మృతదేహాన్ని పోస్ట్ పోస్టుమార్టం నిమిత్తం తూప్రాన్ ప్రభుత్వ ఆసుపత్త రలించి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు.

## ఘనంగా వెల్దుర్తి మండలం వ్యాప్తంగా స్వాతంత్ర దినోత్సవం వేడుకలు



**వెల్దుర్తి, ఆగస్టు 15 (నినాదం):**
వెల్దుర్తి మాసాయిపేట మండలాల్లో ఎంపీడీవో కార్యాలయంలో, తాసిల్దార్ కార్యాలయంలో స్వాతంత్ర దినోత్సవం 80 సంవత్సరాల వేడుకలు ఘనంగా జరిపారు అదేవిధంగా ప్రభుత్వ కార్యాలయాల దగ్గర స్వాతంత్ర జెండా ఆవిష్కరణ జరిపారు అనంతరం వెల్దుర్తి మాసాయిపేట మండలాల్లోని చుట్టుపక్కల గ్రామాలలో స్వాతంత్ర దినోత్సవం 80 సంవత్సరాల కావస్తుంది సందర్భంగా ప్రతి ఒక్కరు జెండా ఆవిష్కరణ జరుపుకొని ఆనందంతో స్వీట్లు అరటిపండ్లు పంపిణీ చేశారు అనంతరం మాసాయిపేట మండల కేంద్రంలో అన్ని ప్రభుత్వ కార్యాల దగర జెండా ఆవిష్కరణ జరిపారు అదేవిధంగా గ్రామపంచాయతీ దగ్గర మాసాయిపేట గ్రామ సర్పంచ్ వీరన్న గారి కృష్ణారెడ్డి చేతుల మీదుగా స్వాతంత్ర జాతీయ తన చేతుల మీదుగా ఆవిష్కరించారు ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు , గ్రామపంచాయతీ కార్యదర్శి రాణి రెడ్డి, తాసిల్దార్ జ్ఞాన జ్యోతి, ఆర్ఐ టెన్షన్, జిల్లా పంచాయతీ శాఖ అధికారి, చిటికెల నాగరాజు, టి ఎస్ సి ఎస్ డైరెక్టర్ నర్సింలు, ఉప సర్పంచ్ పసుల వెంకటేశం, మాజీ ఎంపిటిసి చెరుకు సిద్ధిరాములు గౌడ్ కాంగ్రెస్ యువసేన అధ్యక్షుడు పాంబండ శంకర్ బిజెపి నాయకులు గౌరగల రాములు, బిజెపి ముక్క యాదగిరి ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు నిజాంబాద్ ఇన్చార్జి ఏర్పుల యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## కూరగాయలు పండించే రైతులకు ఎకరాకు రూ.9,500 సబ్సిడీ

**హైదరాబాద్, నినాదం :** ప్రస్తుత వాతావరణ పరిస్థితుల దృష్ట్యా కూరగాయలు పండించే రైతులకు ప్రభుత్వం ఎకరాకు రూ.9,500 సబ్సిడీ అందజేస్తుందని వ్యవసాయ శాఖ అధికారి నందకిషోర్ తెలిపారు. శుక్రవారం అమరచింత మండలంలోని సింగంపేట గ్రామంలో రైతులతో ఆయన సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన రైతులతో మాట్లాడుతూకూరగాయలు సాగు చేసే రైతులు విత్తనాలు, మందుల కొనుగోలు రసీదులతో వ్యవసాయ అధికారిని సంప్రదించాలని సూచించారు. అలాగే పామాయిల్ తోటల సాగుకు కూడా ప్రభుత్వం ప్రోత్సాహం అందిస్తుందని వారు పేర్కొన్నారు.ఎరువులు కొనుగోలు చేయాలంటే రైతులకు ఫార్మర్ రిజిస్ట్రేషన్ తప్పనిసరి అని వ్యవసాయ విస్తరణ అధికారి తెలిపారు. సింగంపేట గ్రామంలో ఇంకా దాదాపు 100 మంది రైతులు రిజిస్ట్రేషన్ చేసుకోవాల్సి ఉందని, వెంటనే పూర్తి చేయాలని సూచించారు.కూరగాయలు పండించే రైతులతో తదుపరి సమావేశం వచ్చే బుధవారం గ్రామ పంచాయతీ కార్యాలయంలో నిర్వహిస్తామని గ్రామ సర్పంచ్ సలోమిమన్యం తెలిపారు. ఆ రోజు అందరు రైతులు తప్పనిసరిగా హాజరు కావాలని కోరారు.

## వైద్య సేవలకు గుర్తింపు.. డాక్టర్ దశరథకు ప్రశంసా పురస్కారం



**కోదాడ,ఆగస్టు 15(నినాదం):**
జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా కోదాడ ఏరియా ఆసుపత్రి మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ దశరథ ఎం.ఎస్. ప్రశం సా పురస్కారం అందుకున్నారు. శనివారం జిల్లా పోలీస్ పరేడ్ గ్రౌండ్లో జరిగిన స్వాతంత్ర దినోత్సవ వేడుక కార్యక్రమంలో భాగంగా ఉత్తమ సేవలను గుర్తించి ఈ పురస్కారం అందజే శారు. ఆసుపత్రి సేవలను మెరు గుపర్చడంలో చూపిన చొరవకు ఈ అవార్డు దక్కింది. రోగులకు మెరుగైన వైద్య సేవలు అంది ంచడంలో ఆయన చేస్తున్న కృషిని ఈ సందర్భంగా అభినం దించా రు. ఆయన సేవలను జిల్లా కలెక్టర్ అభినందించారు. ఈ సందర్భంగా డాక్టర్ దశరథకు పలువురు అభినందనలు తెలిపారు.

## సమరయోధుల త్యాగాలను స్ఫూర్తిగా తీసుకోవాలి

### -సర్పంచ్ కటికి కిరణ్ కుమార్

**తల్లాడ, ఆగస్టు 15 (నినాదం):** 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు తల్లాడ మండలం మల్లారం గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ కటికి కిరణ్ కుమార్ జాతీయ జెండాను ఆవిష్కరించి, జాతీయ గీతాన్ని ఆలపించారు. అనంతరం సర్పంచ్ కటికి కిరణ్ కుమార్ మాట్లాడుతూ దేశానికి స్వాతంత్ర్యం సాధించేందుకు ఎందరో మహనీయులు తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పోరాడారని, వారి త్యాగాల ఫలితంగానే నేడు మనం స్వేచ్ఛగా జీవిస్తున్నామని అన్నారు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకుని దేశాభివృద్ధికి తమ వంతు కృషి చేయాలని పిలుపునిచ్చారు.గ్రామాల అభివృద్ధితో పాటు విద్య, పరిశుభ్రత, పర్యావరణ పరిరక్షణకు ప్రజలు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. దేశ ఐక్యత, సమగ్రతను కాపాడుతూ ప్రజలంతా కలిసికట్టుగా ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ముఖ్యంగా యువత దేశ ప్రగతిలో భాగస్వాములై సమాజానికి ఉపయోగపడే కార్యక్రమాల్లో ముందుండాలని కోరారు.ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ అభివృద్ధికి ప్రజల సహకారం ఎంతో అవసరమని, ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరేలా ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేయాలని సర్పంచ్ పేర్కొన్నారు.కార్యక్రమంలో ఉపసర్పంచ్ గుర్రం యశోద, పంచాయతీ కార్యదర్శి షేక్ సిద్ధిక్ మియా, మాజీ ఉపసర్పంచ్ ఎర్రి నరసింహారావు, కాంగ్రెస్ నాయకులు భూక్యా అంజి, పాల్గొన్నారు.

## సికింద్రాబాద్ రైల్వే ఆఫీసర్స్ క్లబ్‌లో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు





**హైదరాబాద్ బ్యూరో, ఆగస్టు 15 (నినాదం) :** సికింద్రాబాద్‌లోని రైల్వే ఆఫీసర్స్ క్లబ్‌లో దక్షిణ మధ్య రైల్వే ఆధ్వర్యంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు శనివారం ఘనంగ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి దక్షిణ మధ్య రైల్వే డివిజనల్ రైల్వే మేనేజర్ శ్రీ డా. ఆర్. గోపాలకృష్ణన్ ముఖ్య అతిథిగా హాజరై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రైల్వే అధికారులు, సిబ్బంది, వారి కుటుంబ సభ్యులు పాల్గొని దేశభక్తిని చాటుకున్నారు.

## జాతీయ జెండాకు హాజరుకాని మహిళా వార్డు సభ్యులు

### -ముఖ్యమంత్రి ఆదేశాలు పాటించని వార్డు సభ్యురాలు

**వెల్దుర్తి, ఆగస్ట్ 15 (నినాదం) :** మెదక్ జిల్లా మాసాయిపేట మండలం కేంద్రంలోని జాతీయ జెండా ప్రతి ఒక్కరి బాధ్యత భారతదేశ జాతీయ జెండా పండుగను జరుపుకోవడం చాలా గొప్పది. స్వాతంత్యం కొరకు పోరాడిన మహానుభావుల త్యాగధనుల ఫలితమే జాతీయ జెండా ఆవిష్కరణ దినోత్సవం ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రభుత్వ కార్యాలయాలు ప్రైవేట్ కార్యాలయాలు పైన జాతీయ జెండా ఎగురవేయాలి. మెదక్ జిల్లా మాసాయిపేట గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద గ్రామ సర్పంచ్ వీరన్న గారి కృష్ణారెడ్డి, ఆధ్వర్యంలో జాతీయగీతం పాటతో విలపించి ఎగరవేశారు కానీ మహిళలువార్డు సభ్యురాలు, జాతీయ పతాకం ఎగరవేయడానికి రాలేదు. మన జాతీయ గీతాన్ని జాతీయ పతాకాన్ని గౌరవించవలసిన అవసరం ఉండగా వీరు అలా పాటించడం లేదు. ప్రభుత్వం వీరిపై విచారణ జరిపించి న్యాయం చేయాలని ప్రజలు కోరుతున్నారు.ఉప సర్పంచ్ పసుల వెంకటేశం కార్యదర్శి రాణి రెడ్డి, జిల్లా పంచాయతీ శాఖ అధికారి, పంజా వెంకటేశం, గుడ్డి సిద్ధ రమేష్ పాల్గొన్నారు.

## మంత్రి ఉత్తమ్‌కు తలపాగా అందించిన మోతిలాల్

### మంత్రి ఉత్తమ్‌కు తలపాగా అందించిన మోతిలాల్

**పాలకవీడు, ఆగస్టు 15 ( నినాదం):**
రాష్ట్ర భారీ నీటిపారుదల , పౌరసరఫరాల శాఖ మంత్రి కెప్టెన్ నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి కి జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మాలోతు మోతిలాల్ నాయక్ తలపాగా అందజేశారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలలో భాగంగా శనివారం సూర్యాపేట జిల్లా పోలీస్ సూపరింటెండెంట్ కార్యాలయంలో జెండా ఆవిష్కరణకు విచ్చేసిన మంత్రి ఉత్తమ్ కు తెలంగాణ గిరిజనుల సాంప్రదాయక తలపాగాను ధరించాలని మోతీలాల్ కోరగా ఆహ్వానించి తలపాగా స్వీకరించి తలపై అలంకరించుకుని ఆనందం వ్యక్తం చేశారు. అనంతరం జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ నరసింహ లు పుష్పగుచ్చం అందజేసి స్వాతంత్ర దినోత్సవ



వేడుకలకు ఆహ్వానం పలికారు.

## రేపటి నుంచి పాలకవీడులో ప్రజావాణి



**పాలకవీడు,ఆగస్టు 15(నినాదం):**
తెలంగాణ ప్రభుత్వ ఆదేశాల మేరకు రేపటి నుంచి ప్రతి సోమవారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఎంపీడీవో, నోడల్ అధికారి జీ. లక్ష్మి తెలిపారు. ప్రజలు తమ సమస్యలపై ఫిర్యాదులు, వినతి పత్రాలు సమర్పించవచ్చన్నారు. మండల స్థాయి అధికారులు హాజరై సంబంధిత శాఖల సమస్యలను పరిష్కరించేలా చర్యలు తీసుకుంటారని తెలిపారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## పోలీసుల విధులకు ఆటంకం.. యువకుడిపై కేసు

**భీమదేవరపల్లి ఆగస్టు 15 (నినాదం):**
పోలీసుల విధులకు ఆటంకం కలిగించిన యువకుడిపై వంగర పోలీసులు కేసు నమోదు చేశారు. పోలీసుల వివరాల ప్రకారం.. హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలోని వంగర పోలీస్‌స్టేషన్ పరిధిలో శుక్రవారం రాత్రి సుమారు 10.20 గంటలకు 100 డయల్‌కు సమాచారం అందింది. దీంతో పెట్రోల్ కార్ సిబ్బంది వంగర గ్రామంలోని సంఘటన స్థలానికి చేరుకున్నారు. పీవీ నగర్‌కు చెందిన కొండిపాముల పృథ్వి (27) పోలీసు సిబ్బందిని దూషిస్తూ, చేతులతో నెట్టివేసి విధులకు ఆటంకం కలిగించినట్లు పోలీసులు తెలిపారు.

## ఉత్తములకు ఉత్తమ సేవా అవార్డు



**నూతనకల్,ఆగస్టు 15 (నినాదం):**
మండలంలోని వివిధ శాఖల అధికారులకు 80వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా సేవలను గుర్తించి జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్,ఎస్పీ నరసింహ చేతుల మీదుగా తహసిల్దార్ శ్రీనివాసరావు,ఎంపీడీవో సునీత,ఎస్సై నాగరాజు లకు ఉత్తమ సేవా ప్రశంస పత్రాలను అందుకున్నారు.ఈ సందర్భంగా పురస్కారం అందుకున్న అధికారులు మాట్లాడుతూ.ఈ పురస్కారంతో తమపై మరింత బాధ్యత పెరిగిందని,నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి నిబద్ధతతో కృషి చేస్తామని తమ సేవలను గుర్తించి ఉత్తమ అవార్డుకు ఎంపిక చేసిన రాష్ట్ర ప్రభుత్వానికి,కలెక్టర్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## సైనికుడి వేషధారణలో చిన్నారి అయాన్ సందడి



**కోదాడ,ఆగస్టు 15(నినాదం):**
అనంతగిరి మండలం పాలవరం గ్రామానికి చెందిన చిన్నారి బెల్లంకొండ అయాన్ సైనికుడి వేషధారణలో అలరించాడు. జాతీయ జెండాను చేతబూని దేశభక్తిని చాటుతూ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల స్ఫూర్తిని ప్రతిబింబించాడు. సైనికుడి వేషంలో ముస్తాబైన అయాన్ చూపరులను విశేషంగా ఆకట్టు కున్నాడు.చిన్నారి వేషధార ణను చూసి కుటుంబ సభ్యులు, గ్రామస్థులు మురిసిపోయారు.

# కోదాడ మున్సిపల్ కార్యాలయం ఎదుట ఉద్రిక్తత!

### ఉద్యోగాల నుంచి తొలగించారంటూ ఆవేదన!



**కోదాడ,ఆగస్టు 15(నినాదం):**
కోదాడ పట్టణ మున్సిపల్ కార్యాలయం ఎదుట శనివారం ఉద్రిక్త పరిస్థితి నెలకొంది. తమ ఉద్యోగాలను తొలగించడంపై ఆవేదన వ్యక్తం చేస్తూ ఓ మహిళ పెట్రోల్ తాగేందుకు యత్నించగా.. ఆమె కూతురు అక్కడే నిరసనకు దిగారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా మున్సిపల్ కార్యాలయంలో జెండా ఆవిష్కరణ కార్యక్రమానికి ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి వచ్చిన సమయంలో ఈ ఘటన చోటుచేసు కుంది.తమ సమస్యను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లేందుకు పులి రత్నమ్మ అక్కడికి వచ్చారు. తమకు ఉద్యోగాలు కల్పించిన అనంతరం విధుల నుంచి తొలగించారని, తిరిగి ఉద్యోగాల్లోకి తీసుకోవాలని కోరుతూ వినతిపత్రం సమర్పించేందుకు ప్రయత్నించారు. ఉద్యోగాలు కోల్పోవడంతో కుటుంబం తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటోందని, తమకు న్యాయం చేయాలని ఆమె కోరారు. అయితే సమస్య పరిష్కారంపై స్పష్టత రాకపోవడంతో తీవ్ర మనస్తాపానికి గురైన రత్నమ్మ అకస్మాత్తుగా తన వెంట తెచ్చుకున్న పెట్రోల్ తాగేందుకు యత్నించినట్లు సమాచారం.

**అప్రమత్తమైన పోలీసులు.. ఆసుపత్రికి తరలింపు**
రత్నమ్మ పెట్రోల్ తాగేందుకు ప్రయత్నించడంతో అక్కడున్న పోలీసులు, ఇతరులు వెంటనే అప్రమత్తమై ఆమెను అడ్డుకున్నారు. దీంతో మున్సిపల్ కార్యాలయం వద్ద కొద్దిసేపు ఉద్రిక్త పరిస్థితి నెలకొంది. అనంతరం 108 అంబులెన్స్ సాయంతో పులి రత్నమ్మను ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. ఆమె పరిస్థితిపై వైద్యులు పరిశీలించినట్లు తెలిసింది.

**తల్లి సమస్యకు న్యాయం చేయాలంటూ కూతురు నిరసన**
ఇదే సమయంలో రత్నమ్మ కూతురు పులి జ్యోతి కూడా తల్లి సమస్యకు న్యాయం చేయాలంటూ మున్సిపల్ కార్యాలయం ఎదుట నిరసన చేపట్టారు. తల్లీకూతుళ్లను ఉద్యోగాల నుంచి తొలగించడం అన్యాయమని, తమ కుటుంబానికి న్యాయం చేయాలని ఆమె డిమాండ్ చేశారు. ఎన్నాళ్లుగానో మున్సిపాలిటీలో పనిచేస్తున్న తమకు ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు.

**ఉద్యోగాల్లోకి తిరిగి తీసుకోవాలని డిమాండ్**
తమ జీవనాధారమైన ఉద్యోగాలను తిరిగి ఇప్పించాలని తల్లీకూతుళ్లు అధికారులను కోరారు. ఉద్యోగాలు కోల్పోవడంతో కుటుంబ పోషణ భారంగా మారిందని, ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని తెలిపారు. ఎమ్మెల్యే పద్మావతి రెడ్డిని కలిసి తమ గోడును వివరించి, తిరిగి ఉద్యోగాల్లోకి తీసుకునేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేసినట్లు చెప్పారు. సమస్యను అధికారులు వెంటనే పరిష్కరించాలని, లేనిపక్షంలో ఆందోళనను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

**ఆరోపణలను ఖండించిన మున్సిపల్ కమిషనర్**
కాగా, తమపై వస్తున్న ఆరోపణలను మున్సిపల్ కమిషనర్ రమాదేవి ఖండించారు. కార్మికులు చేస్తున్న ఆరోపణల్లో వాస్తవం లేదని ఆమె పేర్కొన్నారు. ఉద్యోగాలు, వేతనాలకు సంబంధించిన అంశాలపై నిబంధనల ప్రకారమే వ్యవహరిస్తున్నామని స్పష్టం చేసినట్లు తెలిసింది. మున్సిపాలిటీలో కార్మికుల నియామకాలు, వేతనాల చెల్లింపులకు సంబంధించి నిబంధనలను అనుసరిస్తున్నామని పేర్కొన్నట్లు సమాచారం.స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా మున్సిపల్ కార్యాలయం వద్ద చోటుచేసుకున్న ఈ పరిణామం స్థానికంగా చర్చనీయాంశంగా మారింది.

## బీసీ మహిళకు దక్కిన గౌరవం



**కోదాడ,ఆగస్టు 15(నినాదం):** అనంతగిరి మండలంలోని ఖానాపురం గ్రా మ పీఏసీఎస్‌లో 80వ స్వాతం త్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. చైర్మన్ అనారోగ్య కారణాలతో కార్యక్రమానికి హాజ రుకాకపోవడంతో వైస్ చైర్మన్ మర్రి లక్ష్మీ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జాతీయ జెండాను ఎగురవేయడం తనకు ఎంతో ఆనందంగా ఉందని తెలిపారు. ఈ గౌరవం తనకు మరపురాని అనుభూతి అని పేర్కొన్నారు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ దేశ అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఆమె పిలుపునిచ్చారు. మహిళలకు సమాన అవకాశాలు కల్పించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.

## ఇకపై మండల కేంద్రంలోనూ ప్రజావాణి



**నూతనకల్,ఆగస్టు 15 (నినాదం):**
ప్రజలకు పాలనను మరింత చేరువ చేయాలని లక్ష్యంతో తెలంగాణ ప్రభుత్వం ప్రజావాణి కార్యక్రమంపై కార్యచరణ మొదలుపెట్టిందని ప్రజా వాణి ఇక పై ప్రతి సోమవారం మండల స్థాయిలో 10 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంటల వరకు మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహిస్తారని ఎంపీడీవో సునిత తెలిపారు.ప్రజల వినతులు, సమస్యలను నేరుగా అధికారులకు అందజేసే అవకాశం ఉందని ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులు,వినతులను ప్రజావాణి పోర్టల్ లో నమోదు చేసి,వాటిని సంబంధిత శాఖకు పంపించి పరిష్కారానికి చర్యలు చేపట్టనున్నామన్నారు.

## ఉత్తమ సేవకుగాను ప్రశంసా పత్రం అందుకున్న ఎమ్మార్వో కృష్ణవేణి



**డోర్నకల్ /మరిపెడ (నినాదం):**
మరిపెడ మండల ప్రజలకు ఉత్తమ సేవలను అందించినందుగాను ఎమ్మార్వో కృష్ణవేణికి స్వతంత్ర దినోత్సవం రోజున మహబూబాద్ కలెక్టర్ కార్యాలయంలో డోర్నకల్ నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్రు నాయక్ చేతుల మీదుగా ఉత్తమ అవార్డు ప్రశంస పత్రాన్ని అందుకున్నారు. మరిపెడ మండలంలోని పలువురు అధికారులు శుభాకాంక్షలు తెలియజేశారు.